
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

నల్లగొండ

బుధవారం 16 ఆగస్టు 2017



నల్లగొండ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించి వందనం సమర్పిస్తున్న మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్



మాట్లాడుతున్న నేతి విద్యాసాగర్

- ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు
- చెరువుల పునరుద్ధరణకు మిషన్ కాకతీయ
- డిసెంబర్ నాటికి ఇంటింటికీ భగీరథ నీరు
- లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు డిండి ఎత్తిపోతల
- పరిశ్రమల స్థాపనకు టీఎస్ ఐ-పాస్
- వచ్చే మూడేళ్లల్లో అంతరాయం లేని విద్యుత్
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మహనీయుల అడుగుజాడల్లో..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు సమిధలయ్యారు... వారి ఆదర్శాలు నెరవేర్చేందుకు, వారి అడుగు జాడల్లో పయనిస్తూ బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం డిప్యూటీ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడారు.

వివరాలు 2, 6, స్ప్రెడ్‌లో...






విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ

శకట ప్రదర్శన





- విద్యార్థులకు ఉచితంగా ఎంఆర్ టీకా
- 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులందరికీ..
- రేపు లాంఛనంగా ప్రారంభం
- వచ్చే నెల 23 వరకు ముమ్మరంగా కార్యక్రమం
- ఏర్పాట్లు పూర్తి

తట్టుకునేలా..

(నల్లగొండ అర్బన్)

చిన్నారులను ప్రాణాంతక అంటువ్యాధుల నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రుబెల్లా(ఎంఆర్) టీకాలు ఇవ్వనుంది. వైద్య పరిభాషలో మీజిల్స్ రూబెల్లాగా వ్యవహరించే ప్రాణాంతకమైన తట్టు వ్యాధి నుంచి కాపాడేందుకు ఇచ్చే ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జిల్లాలో గురువారం లాంఛనంగా ప్రారంభంకానుంది. 7

మూడో అర్చకుడిపై విచారణకు రంగం



- బాసర విగ్రహ వివాదంపై దేవరకొండలో చర్చ 7

ఆందోళనకు దారి తీసిన అరెస్టులు



- జెండావిష్కరణలో వివాదం
- రాస్తారోకోలో పాల్గొన్న దామోదర్‌రెడ్డి 3
- ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు
- సొమ్మసిల్లిన ఆర్డీఆర్ హైదరాబాద్‌కు తరలింపు

ఉత్తమ ఉద్యోగులకు

అవార్డులు



నేతి విద్యాసాగర్ నుంచి అవార్డు అందుకుంటున్న కిష్టయ్యనాయక్, డీఆర్వో



అంజయ్య, డీఆర్డీవో | కృష్ణారావు, ఆర్డీవో | సుదర్శన్ రెడ్డి, డీఎఫ్వో | జయప్రద, ఎంపీవో | పుష్పలత, డీడబ్ల్యూవో | వెంకటాచారి, ఆర్డీవో



లింగయ్యనాయక్, ఆర్డీవో | గోపాల్‌రావు, ఎన్డీసీ | నరసింహరావు, డీపీసీ | సిహెచ్.రమేష్, వెటర్నరీ | చంద్రమోహన్ , డీఈవో | పాపారావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ | నర్సోత్తమరెడ్డి, డీటీడీవో | దయాకర్‌రెడ్డి



నర్సింగరావు, డీసీహెచ్ ఎస్ | నాగార్జున, డీపీఆర్వో | యజ్ఞ నారాయణ, డీఎఫ్వో | వెంకటేశ్వర్లు, డీఎండబ్ల్యూవో | లక్ష్మణచారి, బీసీడబ్ల్యూ | మోతీలాల్, ఏవో | యాకుబ్,(డ్రైవర్) కలెక్టరేట్ | వేంకటేశ్వరమూర్తి, తహసీల్దార్, తిప్పర్తి



మధు, టైపిస్ట్, ఆర్డీవో | కృష్ణారెడ్డి, తహసీల్దార్ | సురేష్, ఎంపీడీవో | ఆసిఫ్,ఎఫ్ఎం,డీఆర్డీఏ | సునిత, సర్పంచ్ బీ.వెల్లెంల | మాదవి,సర్పంచ్ నక్కలపల్లి | ఆర్.వి.టి.బాలజీనాయక్ | అనంతరెడ్డి,సీఎల్‌పీహెచ్



శశికళ,వీపీఎస్ | పిచ్చయ్య,సూపరింటెండెంట్ | క్రిష్టయ్య,ప్రిన్సిపాల్,చింతపల్లి | ఓంప్రకాష్, డీఎంవో, డీఎంహెచ్ వో | కృష్ణమోహన్ ,అసిస్టెంట్, ఈఈ | ఇమామ్, అటెండర్ | శ్రీనివాస్,అసిస్టెంట్, రిజిస్ట్రార్ | జయ, ఆఫీస్ సూపరింటెండెంట్



సుబానుద్దీన్ , ఎఫ్‌బీవో | నాగేశ్వరరావు, ఆర్ఎస్ఐ | వెంకట్‌రెడ్డి, ఎంబీఐ | సలీం, ఏ.ఎం.వీ | భిక్షం,హెడ్‌కానిస్టేబుల్ | ప్రవీణ్‌కుమార్, ఏడీఈ | నవీద్ అమీద్, ఏడీఈ | శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ



లక్ష్మారెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ | అర్జున్ రావు, ఆర్ఐ | గణేష్, డీసీపీవో | రవికుమార్, ఐజీఎంఎస్‌వై | యాదగిరి సీనియర్ అసిస్టెంట్ | వెంకటమ్మ, సూపర్‌వైజర్ | ప్రకాశ్‌రెడ్డి,సర్పంచ్ దోర్నకల్ | నరసింహ, ఎంఈవో



ఇంటలిజెన్స్ ఏఎస్ఐ రవీందర్, హెడ్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి, కానిస్టేబుళ్లు వసీం, ప్రతాప్‌రెడ్డి, సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ సోమిరెడ్డి, గాదరి పాండయ్య, | సీఐ, నల్లగొండ | ఎస్ఐ, నల్లగొండ | మహిత,వ్యవసాయశాఖ



గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలను చెదర గొడుతున్న పోలీసులు

కాంగ్రెస్ నాయకుల అరెస్టుతో

పేటలో ఉద్రిక్తత



●వివాదంగా మారిన పబ్లిక్ క్లబ్ వ్యవహారం ●సొమ్మసిల్లిన మాజీ మంత్రి ఆర్డీఆర్ ● హైదరాబాద్‌కు తరలింపు

సూర్యాపేట: కాంగ్రెస్ నాయకులను మంగళవారం పోలీసులు అరెస్టు చేయడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. సూర్యాపేట పబ్లిక్ క్లబ్ వివాదం కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు దారితీసింది. ఈ క్లబ్ ఆధిపత్యం కోసం కొన్ని నెలలుగా టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య వివాదం జరుగుతోంది. పబ్లిక్ క్లబ్ కార్యదర్శులుగా కట్కూరి గన్నారెడ్డి, కొప్పుల వేణారెడ్డిలు ఎవరికివారే ప్రకటించుకున్నారు. దీంతో మంగళవారం పబ్లిక్ క్లబ్‌లో జాతీయ జెండాను ఎవరు ఎగురవేస్తారోనని ఉత్కంఠ నెలకొంది. ఉదయం 7.30గంటల సమయంలో మాజీ మంత్రి ఆర్డీఆర్ నివాసంలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్‌లో జాతీయ జెండా ఎగుర వేయడానికి పలు వాహనాల్లో వస్తుండగా కొత్త బస్టాండ్ సమీపంలో పోలీసు అధికారులు వాహనాల్లో వచ్చి కాంగ్రెస్ నాయకుల వాహనాలను అడ్డుకున్నారు. ముందస్తుగా 13 మంది కాంగ్రెస్ నాయకులను తమ వాహనాల్లో మేళ్లచెర్వు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ నాయకుల వాహనాలను సూర్యాపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నిరసనగాదీక్ష చేపట్టిన ఆర్డీఆర్

కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారని తెలుసుకున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహంవద్ద 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టారు. ఉదయం 9.30గంటల నుంచి 12.30 గంటల వరకు దీక్ష చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను విడుదల చేసే వరకు దీక్ష కొనసాగిస్తామని ఆర్డీఆర్ తెలిపారు. జాతీయ జెండా ఎగురవేయకుండా అడ్డుకోవడం ఏం ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ప్రజల హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. జాతీయజెండాను అవమానపరిచే విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని దుయ్యబట్టారు. 1.30 గంటలకు పోలీసులు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సుమారు అరగంట కాంగ్రెస్ నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్రంగా తోపులాట జరిగింది. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఒక దశలో కింద పడబోయారు. పోలీసులు ఆర్డీఆర్‌ను పోలీసులు సుమోలోకి ఎక్కించే ప్రయత్నంలో సుమో పైభాగం ఆయన తలకు తగలడంతో సొమ్మసిల్లి పడిపోయారు. నోట మాట కూడా పడిపోయింది. దీంతో ఆయనను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి సిటిస్కాన్ తీశారు. మెరుగైన చికిత్సకోసం ఆర్డీఆర్‌ను హైదారాబాద్‌కు అంబులెన్స్‌లో తరలించారు. దీక్షకు మద్దతుగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి విచ్చేసి ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై మండిపడ్డారు. జాతీయ జెండాను ఎగురవేయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణతల్లి విగ్రహంవద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

29వ వార్డు కౌన్సిలర్ షాహిన్‌బేగం తన భర్త అంజద్‌తో కలిసి ఆర్డీఆర్ నివాసంలో జెండా ఆవిష్కరణలో పాల్గొని బైక్‌పై మున్సిపల్ కార్యాలయానికి వెళ్తుండగా పోలీసులు బైక్‌ని అడ్డుకుని కిందపడేశారు. దీంతో కౌన్సిలర్, ఆమె భర్త కింద పడిపోయారు. వారిని బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మహిళ అని చూడకుండా పోలీసులు అడ్డుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు.

నిరంకుశపాలన సాగిస్తున్న ప్రభుత్వం:తండు

టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తండు శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. దీక్షలో పాల్గొన్న శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగురవేయడానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను దౌర్జన్యంగా అరెస్టు చేయడం తగదన్నారు. పోలీసులు కూడా అధికారపార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దీక్షలో సూది రెడ్డి సత్యనారాయణరెడ్డి, వడ్డెపల్లి రవి, కొండపల్లి సాగర్ రెడ్డి, అంగిరేకుల రాజశ్రీ, చింతమళ్ల రమేష్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బంటుచొక్కయ్యగౌడ్, తూముల సురేష్, ఈద ప్రవీణ్, బెంజారపు రమేష్, పి.బాలులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈ ఘటనపై మానవహక్కుల సం ఘాన్ని, హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.



అంబులెన్స్‌లో ఆర్డీఆర్‌ను హైదరాబాద్‌కు తరలిస్తున్న దృశ్యం



గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్డీఆర్

మేళ్లచెర్వుకు తరలింపు

పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, బైరు వెంకన్న గౌడ్, నూకల మధుసూదన్‌రెడ్డి, గోపగాని వెంకట్‌నారాయణ, సయ్యద్ సలీం, చెంచల శ్రీనివాస్, బొల్లె జానయ్య, నాగులవాసు, బైరు శైలెందర్, రావుల రాంబాబు, జావీద్‌లను సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద అరెస్టు చేసి మేళ్లచెర్వు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మధ్నాహ్నం చివ్వెంల పోలీస్‌స్టేషన్ తీసుకువచ్చి సంతకాలు చేయించుకుని ఆ తర్వాత వదిలిపెట్టారు.

పతాకావిష్కరణలో అపశ్రుతులు

●నకిరేకల్‌లో తలకిందులుగా పతాకావిష్కరణ
●కేతేపల్లిలో కిందకు దించి సరిచేసిన వైనం



నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయంలో తలకిందులుగా పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం

నకిరేకల్, కేతేపల్లి: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం నల్లగొండ జిల్లాలో నిర్వహించిన పతాకావిష్కరణలో పలుచోట్ల అపశ్రుతులు చోటుచేసుకున్నాయి. నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయజెండాను తలకిందులుగా ఎగురవేశారు. జాతీయగీతాన్ని ఆలపించిన తర్వాత కొందరు జాతీయ పతాకం తలకిందులైందని చెప్పడంతో అధికారులు వెంటనే జెండాను కిందికి దించి సరిచేసి మళ్లీ ఎగురవేసి జాతీయగీతం ఆలపించారు. కేతేపల్లి పీహెచ్‌సీలో వైద్యాధికారి లక్ష్మీకాంత్ జెండా ఎగురవేయడానికి ఉపక్రమించగానే అదిఎంతకూ ఎగరలేదు. ఎంత లాగినా జెండాకు కట్టిన దారం వదలకపోవడంతో పైకెత్తిన జెండాను కిందకు దించి దారాన్ని సరిచేసి ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గుత్తా మంజుల జెండా ఎగురవేస్తుండగా అది కూడా ఎగరడానికి మొరాయించింది. దీంతో కొంతమేర కిందకు దించి దారాన్ని సరిచేసి మళ్లీ ఎగురవేయాల్సి వచ్చింది. అయితే ముసురు వర్షాల నేపథ్యంలో కాటన్‌తో తయారు చేసినందున జెండాలు మెత్తబడి ఎగరవేయడంలో ఇబ్బందులు వచ్చాయని అధికారులు సర్దిచెప్పుకున్నారు.



కేతేపల్లి పీహెచ్‌సీలో జాతీయ జెండాను కిందకు దించి జెండాకు కట్టిన దారాన్ని సరిచేస్తున్న దృశ్యం

చికిత్స పొందుతూ రైతు మృతి

కనగల్: అప్పుల బాధతో ఆత్మహత్యయత్నం చేసిన యువ రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండలంలోని తొరగల్ గ్రామానికి చెందిన తంగిరాల అశోక్ (25) తన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో మూడేళ్లుగా పత్తి, వరి పైర్లు సాగు చేస్తున్నాడు. అయితే కాలం కలిసి రాకపోవటంతో సాగులో నష్టాలు వచ్చి రూ.3.50 లక్షల అప్పు అయింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన అతడు ఈ నెల 12న పొలం వద్ద క్రిమిసంహార మందుతాగి ఇంటికి వచ్చి అపస్మారక స్థితికి చేరాడు. కుటుంబ సభ్యులు అతడిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి ఆ తదుపరి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య నిండు గర్భిణి. తల్లి లచ్చమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అవురవాణిలో కొండల్‌రెడ్డి అంత్యక్రియలు

●హాజరైన ఎంఎల్‌సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



అవురవాణి (నార్కట్‌పల్లి): హిమాచల్ ప్రదేశ్‌లోని అనీనా ప్రాంతంలో ప్రమాదవశాత్తు కొండచరియలు విరిగిపడి మృతిచెందిన సుశీ హైటెక్ ఉద్యోగి దుబ్బాక కొండల్‌రెడ్డి అంత్యక్రియలు అతడి స్వగ్రామమైన మండలం అవురవాణిలో మంగళవారం జరిగాయి. అతడి మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్యోగ రీత్యా ఎక్కడో దూరంగా పని చేస్తున్నప్పటికీ తమతో ఎంతో కలివిడిగా ఉండేవారని పలువురు తెలిపారు. 20 ఏళ్లుగా ఎంతో విశ్వాసం, నమ్మకంతో పనిచేస్తున్న కొండల్‌రెడ్డితో పాటు మరో ఉద్యోగి ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై సుశీ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అవురవాణిలో జరిగిన కొండల్‌రెడ్డి అంత్యక్రియల్లో ఎంఎల్‌సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సర్పంచ్ రూపని సత్యనారాయణ, ఎంపీటీసీ ఎల్లయ్య, మాజీ సర్పంచ్‌లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'మండల సాధనే ధ్యేయం'

చండూరు: మండల సాధనే ధ్యేయంగా 309 రోజులుగా నిరసన దీక్షలను చేపడుతున్నామని గట్టుప్పల సర్పంచ్ నామని జగన్నాథం, మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. మంగళవారం నిర్వహించిన 309వ రోజు దీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీపీఎల్ గౌడ్, బీమగాని మల్లేశం, రాపోలు సత్తయ్య, మోదుగు బాల్‌రెడ్డి, దోర్నాల నరేందర్, ముత్తారెడ్డి, అబ్బాస్ పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న నాయకులు

మువ్వన్నెల రెపరెపలు


నాంపల్లిలో సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థుల విన్యాసాలు

నాంపల్లి: నాంపల్లి మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దండిగ నాగమణి వెంకటయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇంద్రపల్లి హుస్సేన్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పి.శైలజ శ్యాంసుందర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ యాలాద్రి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ కె.మాధవయ్య, పీఏసీఎస్‌లో చైర్మన్ ఎరెడ్ల సంజీవరెడ్డి, ఎంఈవో కార్యాలయంలో గురువారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.రాంశెట్టి, జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం బి.శ్రీనయాచారి, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో డి.మల్లేష్, మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యాలయాల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీవో టి.హన్మంతుప్రసాద్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు: స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీధివీధిన మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. బోడంగిపర్తిలోని మంచికంటి యాదగిరి జూనియర్ కళాశాలలో ఎన్ఆర్ఐ డాక్టర్ మంచుకంటి లక్ష్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గట్టుప్పలలో మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో 20మీటర్ల జెండాను నిత్యం నిరసన తెలిపే గ్రామీణ బ్యాంకు ఆవరణలో ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తోకలి వెంకన్న, తహసీల్దార్ పి.వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో జేబీ శైలజ, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ డాక్టర్ రమేష్, సింగం శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐ రమేష్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, వార్డెన్లు దోటి యాదయ్య, గుండా లింగయ్య, మంగమ్మ లు, పీహెచ్‌సీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సబ్ రిజిస్ట్రార్ ఎల్.వాసుదేవరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రావిరాల శ్రీనివాసులు, చండూరు చిట్‌ఫండ్ వద్ద శిరంశెట్టి శ్రీధర్‌బాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కలిమికొండ పారిజాతా జనార్దన్, భూతరాజు ఆంజనేయులు, నల్లగంటి మల్లేశం, బోయపల్లి జంగయ్య, పాలకూరి సత్తయ్య, బొమ్మరబోయిన లచ్చయ్య, బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, జక్కలి పెద్దమ్మ, పడసనబోయిన సుగుణమ్మ, నారపాక లింగమ్మ శంకరయ్య, గాదె పుష్పమ్మ, రాములమ్మ, జగన్నాధం, తోటకూరి శ్రావణి, దామెర యాదయ్య, పగిళ్ళ కల్పన, ఎంఈవో ఎర్రగిన్నెల రవీందర్, చేపూరి రాము, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నెపర్తి సంతోష, మంచుకొండ రామూర్తి, కోమటి వీరేశం, మండల కోఆప్షన్ మెంబర్ రషీద్, పన్నాల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

మర్రిగూడ: స్వాతంత్ర్య వేడుకలను వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నీలిమా చంద్రశేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనంతరాజుగౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంబేద్కర్, ఏవో కార్యాలయంలో శోభారాణి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రఘునాథ్, జిల్లాపరిషత్‌లో ప్రధానోపాధ్యాయుడు భిక్షమయ్య, బీఈడీ కళాశాలలో విజయరామారావు, జబ్బార్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ బాలగంగిరెడ్డి తదితరులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో వంద మీటర్ల జాతీయ జెండాను తీసుకొని ఊరేగింపుగా వెళ్లారు. కుదాబాక్షుపల్లి పాఠశాలలో నోట్‌పుస్తకాలు అందజేశారు. జిల్లాపరిషత్ పాఠశాలలో 1988-89 పూర్వ విద్యార్థులు సభా వేదిక నిర్మించారు. కార్యక్రమంలో ఎండి.షర్బుద్దీన్, పొనుగోటి మాధవరావు, ఎంపీటీసీ మాధగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు రూరల్: స్వాతంత్ర్య వేడుకలు మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల యువజన సంఘం సభ్యులు, ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెలుతురు మాసపత్రిక ఎడిటర్ బక్కయాదయ్య గౌడ్ విద్యార్థులకు రూ.6వేలవిలువ గల డిక్షనరీలు అందజేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఆనగంటి కృష్ణ బహుమతి ప్రదానం చేశారు. మండలంలోని వెల్మకన్నె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నల్లగొండ వెంకటరమణ మోటార్స్ ఆధ్వర్యంలో 170మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీచేశారు. పలివెల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం తెల్కలపల్లి పెంటయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, ఎంపీటీసీ గండు పద్మ సత్యనారాయణ, సర్పంచ్‌లు చెరుపల్లి భారతమ్మ, ఆకుల వెంకన్న, బూడిద మల్లేశ్వరి లింగయ్య యాదవ్, రాజేష్‌గౌడ్, నర్సింహగౌడ్, దేశిడి యాదయ్య గౌడ్, బీరప్ప పాల్గొన్నారు.


చండూరులో..

మునుగోడు: మునుగోడులో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మేడి నాగ లక్ష్మి, సర్పంచ్ పందుల నర్సింహ, తహసీల్దార్ హెచ్.ప్రమీల, ఎస్ఐ ఎ. రాములు, ఐసీడీఎస్ సీడీపీవో జరీనా బేగం, ఏడీఈ సత్యనారాయణ, ఏడీఏ నాగమణి, ట్రాన్స్‌కో ఏఈ రమేష్ కుమార్, ఏవో సిహెచ్ పద్మ, ఇన్‌చార్జీ ఎంఈవో కె. నర్సింహ, ఉజ్వల గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొడ్డు నాగరాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్. రవీందర్, శ్రీ సిద్దార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కడారి కిరణ్ పాల్గొన్నారు.


నాంపల్లిలో..


మునుగోడులో..


మునుగోడు రూరల్‌లో..


మర్రిగూడలో..


మర్రిగూడలో..

ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపీపీ

మునుగోడు రూరల్: ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత పౌరులపై ఉందని మునుగోడు ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదయ్య అన్నారు. మండలంలోని గూడపూర్ గ్రామంలోని నర్సరీ వద్ద గ్రామస్థులకు మామిడి మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ డీవో సీతా కుమారి, గ్రామ సర్పంచ్ దేశిడి యాదయ్యగౌడ్, ఏపీవో సుధాకర్, ఇండ్ల నాగ రాజు, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

మర్రిగూడ: మండలకేంద్రంలోని గ్రామభారతి ఆచార్య నాగార్జున ఆవాస బాలుర విద్యార్థులకు సంజీవని మెడికేర్ సొసైటీ నల్లగొండ ఆధ్వర్యంలో రూ.40వేలు విలువచేసే తాగునీటిని శుద్ధిచేసే పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రామభారతి అధ్యక్షులు సంబాద్రిరెడ్డి, కైలాసం మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్.శ్రీనివాస్, చిలుకూరి పరమాత్మ, శ్రవన్‌కుమార్, గ్రామభారతి అధ్యక్షులు పోనుగోటి జగత్‌రెడ్డి, బాలస్వామి, పాండు, రఘురాములు పాల్గొన్నారు.


తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

డిమాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

మర్రిగూడ: ఈనెల 23న నల్లగొండలో జరిగే డిమాస్ ఆవిర్భావ సభ సందర్భంగా జిల్లా రైతు సంఘం కార్యదర్శి బండ శ్రీశైలం కరపత్రాలను విడుదల చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పలు పార్టీలు, అనుబంధ సంఘాలు కలిసి సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గుండెబోయిన నర్సింహ, యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

అంగన్‌వాడీ కేంద్రానికి దాతల వితరణ

నాంపల్లి: మండలపరిధిలోని మేళ్లవాయి అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన కొందరు దాతలు మంగళవారం ఆటవస్తువులు, బొమ్మలు, పలకలు, బ్యాగులు, సీలింగ్ ఫ్యాను అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి మాట్లాడారు. సామాగ్రిని అందజేసిన వారిలో దాతలు సర్పంచ్ వేముల మల్లయ్య, బత్తుల యాదయ్య, సీతారాములు, ఎన్.వెంకటయ్య, బొల్లెపల్లి శేఖర్, పల్స సైదులు ఉన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



మునిసిపాలిటీలో జెండావిష్కరణ

- **ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు**
- **ప్రభుత్వ, ప్రైవేట్, సంఘ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు**

రామగిరి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రై వేట్ కార్యాలయాలతో పాటు కుల సంఘ భవనాలు, స్వచ్ఛంద సంస్థలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు స్వాతంత్ర్య ఉ ద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కొనియాడారు. అలాంటి ఉద్యమకారుల బాటలో నడవాల్సిన అవసరం ఉందని సూచించారు.

మునిసిపల్ కార్యాలయంలో... మునిసిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మిశ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఎంతో మంది పాల్గొని అమరులయ్యారని అన్నారు. వారి పోరాట ఫలితంగానే ఈ రోజు మనం స్వేచ్ఛావాతావరణంలో జీవించగలుగుతున్నామన్నారు. వారిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్, ఏఎంసీ అరుణకుమారి, ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు, ఏసీపీ ప్రసాదరావు, డీఈ రాములు, ఆర్‌వో ఆరీఫుద్దీన్, ఏఈలు, టీపీవోలు, కౌన్సిలర్లు వెంకట్‌నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, నాగరాజు, ఖయ్యూంబేగ్, యాదగిరిలతో పాటు మాజీకౌన్సిలర్ గోవర్ధన్ పాల్గొన్నారు.



సీపీఐ కార్యాలయంలో....

సీపీఐ కార్యాలయంలో.. సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పల్లా నరసింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కలకొండ కాంతయ్య, పల్లా దేవేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బరిగెల వెంకటేష్, సీనియర్ నాయకులు యాదగిరి, ఏఐపీఎస్‌వో జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, మదార్, ప్రద్యుమ్నారెడ్డి, యూసుఫ్ పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం కార్యాలయంలో... విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతిగృహంలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ భోగోజు సత్యనారాయణచారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాచకొండ గిరి, మదనాచారి, చంద్రశేఖర్, విష్ణుమూర్తి పాల్గొన్నారు. రామగిరి డివిజన్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు చొల్లేటి లక్ష్మణ్ సంఘ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు.

పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో.. సావర్కర్‌నగర్‌లోని పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో కాంప్లెక్స్ కమిటీ ఛైర్మన్ మిర్యాల యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాపోలు సుధాకర్, గంజి కృష్ణయ్య, మిర్యాల రంగయ్య, చెరుపల్లి కృష్ణయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఎం గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్‌లో... పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో ఉన్న ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్ కార్యాలయంలో ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దేవేంద్రమణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీఎల్ఈలు అల్లి వెంకన్న, చింతమళ్ల గోవర్ధన్, చనగోని సతీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో... టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో బీసీ బాలికల వసతిగృహంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.నాగార్జున, కె.సైదులు, జె.నగేష్, సి.కృష్ణ, సాయిచరణ్, విజయ్, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డులో... 27వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ పిల్లి సత్యవతి రామరాజుయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మన్నెం రాములు, స్థానికులు పాల్గొన్నారు.

పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో... పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు కన్నెకంటి సత్యనారాయణాచారి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో దాసోజు బ్రహ్మాచారి, రాంబాబు, చలమయ్య, విజయ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘం ఆధ్వర్యంలో... మేరు సంఘం కార్యాలయంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు గుంటి నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుంటి రమేష్, బోనగిరి శంకర్, విద్యాసాగర్, మల్లికార్జున్, గోవర్ధన్, సుధాకర్, జానకిరాములు పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయంలో...

బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో... బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వైద్యుల సత్యనారాయణ, కట్టెకోలు దీపేందర్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, రమేష్, సోమమల్లయ్య, పాండు పాల్గొన్నారు.

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని రాష్ట్రోపాధ్యాయ సంఘం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వంటెద్దు బిక్షంరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీరరాఘవులు, శివ లింగయ్య, భానుప్రకాష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా కార్యాలయంలో... ట్రస్మా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, నాయకులు ముక్కాముల నర్సింహయాదవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అజీజ్ షరీఫ్, బంగారు భాస్కర్, బిక్షం, వెంకన్న, కుమార్, సాయి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో...జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెద్దబోయిన రామలింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మొహినొద్దిన్, నాయకులు కోటగిరి శంకర్, జమాలొద్దిన్, జోసఫ్, కురేషి, సోమయ్య, నాగరాజు, వెంకన్న, శ్రీనివాస్, నర్సింహ, పార్వతమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.



కేంద్రీయ విద్యాలయంలో పాల్గొన్న విద్యార్థులు



టీడీపీ కార్యాలయంలో జెండావందనం

ఏకలవ్య ఫౌండేషన్ పాఠశాలలో... జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో ఉన్న ఏకలవ్య ఫౌండేషన్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అలుగుబెల్లి కర్ణాకర్ రెడ్డి, డైరెక్టర్లు గింజల నరేందర్‌రెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి, మేకల గౌతమ్‌కుమార్‌రెడ్డి, హెచ్ఎంలు పాల్గొన్నారు.

నీలగిరి డిగ్రీ కళాశాలలో... రామగిరిలో ఉన్న నీలగిరి పీజీ, డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవో మారం సంతోష్‌రెడ్డి, చంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ మధుసూదన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీఎస్‌యూ కార్యాలయంలో...జిల్లా కేంద్రంలోని తెలంగాణ స్టూడెంట్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఇన్‌చార్జి కొండేటి మురళి, నాయకులు లింగంపల్లి నవీన్, కొత్తపల్లి జానయ్య, తీగల రాజు, నవీన్, ప్రశాంత్, సతీష్, సైదులు పాల్గొన్నారు.

12వ బెటాలియన్‌లో.... అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మదర్సాలో జాతీయ పతకానికి సెల్యూట్

ప్రైవేటు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో... ప్రైవేటు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జి అజయ్‌యాదవ్, నాయకులు వీరమల్ల గురుమూర్తి, మొదుగు సైదులు, మురళి, నాగయ్య, నగేష్, వెంకట్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి కార్యాలయంలో.... తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాగృతి నియోజకవర్గ బాధ్యులు మేక విఘ్నేశ్వర్‌రెడ్డి, నాయకులు నర్సింహారావు, బొమ్ము శంకర్, జక్కల నరేష్, నాగరాజు, బాలు, సురేష్, శివ, శంకర్, హరీష్, భాషా, ప్రవీణ్, కరుణ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో...

నల్లగొండ కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేవీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి మిర్యాలగూడ ఆర్డీవో కిషన్‌రావు హాజరయ్యారు. వివిధరంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌లో.. ఇదారె ఇఖామత్‌ఖాన బహదూర్ ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో ఆ సంస్థ అధ్యక్షుడు శహెద్ అహ్మద్ మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ముంతాజ్ ఖురేషి, ఉపాధ్యక్షులు జిలానీ, హుసేన్, న్యాయవాదులు రియాజ్, వాసిక్, సభ్యు

జనవాక్యం...



కాలనీపై వివక్ష విడనాడాలి

- **పొనుగోటి దేవేందర్‌రావు, అమూల్య కాలనీ వాసి**

పట్టణంలోని అమూల్య కాలనీలోని చంద్ర టవర్స్ వద్ద కొన్నేళ్లుగా రోడ్డు వేయించకుండా కాలనీపై వివక్ష చూపుతున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలన్నింటిలో సీసీరోడ్లు వేయించి ఇక్కడ మాత్రం వేయలేదు. గుంతల మయంగా మా రిన ఈ రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

• రామగిరి

నీటి సమాచారం

ఉదయం: ఆర్‌పి రోడ్, పెద్దబండ, దారుషఫా కాలనీ, మిర్యాలగూడ రోడ్, బొట్టుగూడ, గొల్లగూడ, అలకాపురి కాలనీ, గరుడాద్రి కాలనీ, జామ మసీదు, మునుగోడు రోడ్ హౌజింగ్ బోర్డ్ కాలనీ, అక్కచల్మ, ఏసురత్నం ఏరియా, శ్రీనివాస కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ.

సాయంత్రం: పద్మావతి కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివరాం నగర్, వెంకటసాయి గార్డెన్, దారుషఫా కాలనీ, అన్సారి కాలనీ, బషీర్‌భాగ్ చౌరస్తా.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 40, సొరకాయ 40, బెండకాయ 40, దొండకాయ 30, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 60, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 40, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 25.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి
(08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - లై
పీవీఎన్ - నేనే రాజు నేనే మంత్రి
(రామగిరి)

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్
4
jyothimiryalguda@gmail.com
నల్లగొండ ● బుధవారం 16 ఆగస్టు 2017
తిరుమలగిరి | హాలియా | నిడమనూరు | త్రిపురారం | పెద్దవూర | గుర్రంపోడు | నాగార్జునసాగర్

పోస్టల్ ఉద్యోగుల సమ్మెను విజయవంతంచేయాలి

పెద్దవూర: ప్రభుత్వ వైఖరికి నిరసనగా గ్రామీణ తపాల ఉద్యోగులు ఈ నెల 16 నుంచి చేపట్టే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి ఎండీ జానిమియా తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నరేష్, జగన్, లోకేష్, శ్రీనివాస్,యాదగిరి, బానుమతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోస్టల్ ఉద్యోగులు

సీత్లాతండా పాఠశాలపై సర్కారు శీతకన్ను

● పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువు ● ప్రహరీ లేని పాఠశాల ● ఉపాధ్యాయులు, తరగతి గదుల కొరత ● చెట్ల కిందే విద్యా బోధన



రోడ్డు పక్కనే ప్రహరీ లేని పాఠశాల


తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని సీత్లాతండా పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఆంగ్ల మాధ్యమంలో భోదనను ప్రవేశపెట్టడం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తండావాసులు తమ పిల్లలను స్థానిక పాఠశాలలోనే చదివించాలని నిర్ణయించారు. దీంతో 2015-16 విద్యా సంవత్సరంలో 30 మంది విద్యార్థులు ఉంటే ప్రస్తుత విద్యా సంవత్సరంలో 130 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. కానీ పాఠశాలలో కనీస సౌకర్యాల కరువవడంతో విద్యార్థుల తల్లి తండ్రులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు చెట్లకిందనే బోధిస్తున్నారు. వర్షం వస్తే ఇరుకు గదుల్లోనే వివిధ తరగతుల విద్యార్థులకు ఒకే గదిలో బోధిస్తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు బోధించడానికి ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడంతో విద్యార్థుల తల్లి తండ్రులే స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఇద్దరు విద్యావాలంటీర్లను నియమించి వారికి వేతనాలు చెల్లిస్తున్నారు. రోడ్డు వెంట ఉన్న పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు బయటకు వచ్చినపుడు ప్రమాదాల బారిన పడతారేమోనని విద్యార్థుల తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రహరీ లేక హరితహారంలో నాటిన మొక్కలకు కూడా రక్షణ లేకుండా పోయింది. పాఠశాలలో వంటగది లేకపోవడంతో చినుకుపడితే వంటలను తరగతి గదిల్లోనే చేయాల్సి వస్తోందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో తరగతులకు అంతరాయం ఏర్పడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. మూత్రశాలలు లేక బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోందిని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటస్థలం కూడా లేకపోవడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారని తల్లి తండ్రులు పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



చెట్లకిందనే విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు

చెట్ల కిందే పాఠాలు



మా పాఠశాలలో సరిపోను గదులు లేకపోవడంతో ఉపాధ్యాయులు తరగతులను చెట్ల కిందనే బోధిస్తున్నారు. మేము అడుకోవడానికి ఆటస్థలం కూడా పాఠశాలలో లేదు.

- రమావత్ దత్తు, 5వ తరగతి

మంచి నీటి సౌకర్యం లేదు



మాపాఠశాలలో టాయిలెట్స్ సౌకర్యం లేదు. దీంతో మేము మలమూత్ర విసర్జనకు బయటకు వెళ్తున్నారు. తాగునీరు లేకపోవడంతో బాటిల్స్‌లలో మంచినీళ్లను ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నారు.

- బాణావత్ అనూష

కనీస సౌకర్యాలు కల్పించాలి



పాఠశాలలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్ట డంతో తల్లి తండ్రులను తమ పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించారు. మౌలిక సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయులను నియమించాలి.

- బాణావత్ శ్రీనివాస్‌నాయక్, హెచ్‌ఎం

ఇంటర్వ్యూ



విద్యుత్ పంపిణీ వ్యవస్థ మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

- శ్రీనివాస్‌రెడి, ఏఈ

ఆంధ్రజ్యోతి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పురోగతి ఎలా ఉంది?

ఏఈ: సుమారు రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 33.11 కేవీ సబ్‌స్టేషన్ సివిల్ పనులు పూర్తికావచ్చాయి. 2, 3 నెలల్లో విద్యుత్ స్థంబాలు, లైన్లు ఏర్పాటు చేసి సబ్‌స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

ఏఈ: 100 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో, వ్యవసాయ పొలాల్లో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్థంభాలు, లూజ్ లైన్లు, ఫ్లింట్ సమస్యలను గుర్తించి సత్వరమే వాటిని మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నాం. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకపోవడంతో పాటు ప్రమాదాలు జరగవు.

ఆంధ్రజ్యోతి: దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతియోజన పథకం ఉద్దేశం?

ఏఈ: ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు విద్యుత్ స్థంబాలు, లైనింగ్ లేని ప్రాంతాలను గుర్తించి అక్కడ వాటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటి వరకు విద్యుత్‌కనెక్షన్ తీసుకొని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రూ. 125 రూపాయలు చెల్లిస్తే వారికి కొత్త కనెక్షన్, మీటర్, సర్వీస్ వైరు ఎల్‌ఈడీ లైట్లను అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: వ్యవసాయానికి 24 గంటల కరెంటును అందిస్తున్నారా?

ఏఈ: రైతుల డిమాండ్ మేరకు ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల తీర్మాణాల మేరకు కరెంటును సరఫరా చేస్తాం.

● తిరుమలగిరి(సాగర్)

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిచ్చి 70, బెండకాయ 30, దొండకాయ 25, దోసకాయ 15, గోకర 35, ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: జయ జానకి నాయక

విద్యార్థులకు బహుమతుల అందజేత

త్రిపురారం: విద్యార్థులు మొక్కలు నాటి పరిరక్షించడం అభినందనీయమని ఎస్ఐ ఆరీఫ్, ఇంచార్జి ఎంపీడీవో సత్యప్రభ అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు పరిరక్షించిన విద్యార్థులకు టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వారు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి విద్యార్థి మొక్కలు నాటా పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఏళ్ల మహేందర్‌రెడ్డి, జాగృతి కన్వీనర్ నవీన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శైలజ, మంజుల, వీరశేఖర్, సఫియా, భాను, రవి, విజయ, బాలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

నిడమనూరు: విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు అధ్యక్షుడు శింగి రికొండ కిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలలో టెన్త్, ఇంటర్‌లో మెరిట్ సాధించిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డీసీ పాంపాటి శ్రీనివాసులు సోదరుల సహకారంతో నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చేయూత నిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాసులు, ఉన్నం శ్రీనివాసరావు, పాంపాటి రామయ్య, యాదయ్య, ఆంజనేయులు, అధ్యాపకులు షమీమ్, సోమయ్య, నవీన్‌కుమార్, శ్రవణ్, మన్మథరావు, కిరణ్, విజయ, శ్రీను, నరేందర్‌బాబు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం

కోర్టు స్థలం అప్పగింతకు చర్యలు

నిడమనూరు: మండల కేంద్రంలోని క్యాంపు ఆవరణలో కోర్టు పక్కా భవనం కోసం కేటాయించిన 29 గుంటల ఎన్ఎస్పీ స్థలాన్ని మంగళవారం నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణమూర్తి, టీఆర్ఎస్ నయోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలు స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోర్టు నిర్వహణ కోసం స్థలాన్ని అప్పగించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హాలియా సీఐ పార్థసారధి, తహసీల్దార్ మందడి నాగార్జున్‌రెడ్డి, ఎస్ఐ యాదయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ కోటిరెడ్డి, ఉన్నం చినవీరయ్య, న్యాయవాదులు ముప్పా అరుణ్‌కుమార్, బొ ల్లం శ్రీనివాస్‌యాదవ్, ఉన్నం సత్యానారాయణ, నాయకులు కేవీ రామారావు పాల్గొన్నారు.



కోర్టు స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్జీ

శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం: టీఆర్ఎస్

హాలియా: తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శ్రీకాంతాచారి జయంతిని అనుముల మండల టీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్నమల్ల సత్యం, కోనాల శివయ్య, ఇరిగి పెద్దులు, పోషం శ్రీనివాస్‌గౌడ్, జంగాల లక్ష్మి, సురభి రాంబాబు, ఆవుల సైదులు, అంజిబాబు, కత్తి కోటిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి : లింగారెడ్డి

పెద్దవూర: విద్యార్థులు కష్టపడి చదవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, విజయారెడ్డి, చామకూరి లింగారెడ్డి,వాసు,తదితరులున్నారు.



బహుమతి ప్రదానం చేస్తున్న లింగారెడ్డి

విద్యార్థులు ప్రతిభ చూపాలి

కొండమల్లేపల్లి : విద్యారంగంలో విద్యార్థులు ప్రతిభ కనబర్చితే ప్రోత్సాహాలు అందజేస్తామని దేవరకొండ మండల కౌన్సిలర్ వలసాని వెంకటేష్ యాదవ్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 10వ తరగతిలో మొదటిస్థానం సాధించిన విద్యార్థికి రూ.1500, రెండవ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 1200లు, మూడవ స్థానం సాధించిన విద్యార్థికి రూ.1000 చొప్పున అందజేశారు. ఆటలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.10 వేల 700ల విలువ చేసే టిఫిన్ బాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్ర గోపాల్‌రెడ్డి, సర్పంచ్, ఉప సర్పంచ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎంపీ నుంచి అవార్డులు అందుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్, సత్తెమ్మ

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రధానం

దేవరకొండ టౌన్ : దేవరకొండ పరిధిలోని ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, జడ్పీచైర్మన్ నేనావతు బాలునాయక్‌ల నుంచి అవార్డులు అందజేశారు. దేవరకొండ ప్రభుత్వ వైద్యశాలలో సీనియర్ నర్సుగా పనిచేస్తున్న నక్క సత్తమ్మ, అటవీశాఖలో పనిచేస్తున్న బాబా, డిండి ఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ 108లో ఈఎంటీగా పనిచేస్తున్న వి.వెంకటేశ్వర్లు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు.

కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న నెల్వలపల్లి సర్పంచ్



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ నాగభూషణం

చింతపల్లి : చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామాన్ని బహిరంగ మల మూత్ర విసర్జన రహిత గ్రామంగా నెల్వలపల్లి గ్రామసర్పంచ్ అంగిరేకుల నాగభూషణం తీర్చిదిద్దారు. నెల్వలపల్లి గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దినందుకు జిల్లాకేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిల నుంచి సర్పంచ్ నాగభూషణం ఉత్తమ అవార్డు అందుకున్నారు. గ్రామంలో 474 గృహాలు ఉండగా 474 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా నాగభూషణం కృషి చేశారు. నాగభూషణంకు ఉత్తమ అవార్డు రావడంపై పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

డిండి ఎత్తిపోతలతో దేవరకొండ సస్యశ్యామలం

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్ర

దేవరకొండ టౌన్ : డిండి ఎత్తిపోతలతో దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతలకు సంబంధించిన రిజర్వాయర్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని, ఎత్తిపోతల కింద 12వేల 972 ఎకరాలకుగాను 7వేల 400ల ఎకరాలను సేకరించడం జరిగిందన్నారు. అనంతరం బీఎన్‌ఆర్ కాలనీలో మంచినీటి సమస్యపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రవికుమార్, ఎంపీపీ మేకల శ్రీనివాస్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహా, వేణుధర్‌రెడ్డి, మంజ్యానాయక్, జాన్‌యాదవ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి : వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కొండమల్లేపల్లి సీఐ శివరాంరెడ్డి అన్నారు. మంగళవారం గుడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన శాంతి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలీస్‌శాఖ సూచించిన నియమాలు పాటించి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఎస్ఐ రాఘవేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామాల సర్పంచ్‌లుపాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం

డిండి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబర్చిన టి.గౌరారం, దొంతినేని హనుమంతరావు, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు దాతలు నగదు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. 2016-17 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు దేవరకొండ బీజేపీ నగరపంచాయతీ కౌన్సిలర్ వలసాని వెంకన్నయాదవ్ రూ.4వేలు ప్రోత్సహకాన్ని అందజేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వనం బుచ్చయ్య ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

డిండి : డిండి మండలం బొలనపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆడపాల రాజిరెడ్డి రుక్కమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ఆడపాల రాజేందర్‌రెడ్డి మంగళవారం నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వీరకారి నాగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తహేరబేగం, వీరకారి రాంకిరణ్, ఉపసర్పంచ్ కేశీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి ఆశయసాధనకు కృషి

కొండమల్లేపల్లి : తెలంగాణ ఉద్యమనేత శ్రీకాంతచారి జయంతిని మంగళవారం టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు ఖదీర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంతాచారి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వి నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - లై
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 10వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.



చింతపల్లిలో ఉట్ల పండగ నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం నిర్వహించారు. మహిళలు కోలాటాలు, నృత్యాలు చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కడారి అంజయ్య యాదవ్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు, పట్టణ నాయకులు జైపాల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మాద్గుల యాదగిరి, కాశయ్య, బూడిద వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ గట్టుపతి వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద మంగళవారం ఉట్ల పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువతి, యువకులు ఆనందోత్సవాలతో ఉట్లను కొట్టారు. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కృష్ణునికి అభిషేకం, త్రికాల పూజలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సర్పంచ్ నట్వ అంజనమ్మ, ఎంపీటీసీలు కాసారపు శ్వేత శ్రీనివాస్, ఎలిమినేటి అలివేలు నర్సింహా, వేద పండితులు ఆదిత్యుని శేషశర్మ, ఎ.లక్ష్మయ్య శర్మ, వి.నర్సింహామూర్తి, వి.లక్ష్మయ్య శర్మ, ఎ. సత్యనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ టౌన్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను దేవరకొండ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతరామాలయం వద్ద రాత్రి ఉట్ల కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు, నక్క వెంకటేష్, నేతాళ్ళ వెంకటేష్, అంజయ్యతోపాటు చంద్రబాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం


శ్రీకాంతాచారికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీకాంతాచారి జయంతి

గొల్లగూడ: తెలంగాణ మలిదశ ఉద్యమ తొలిఅమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతిని విశ్వకర్మ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం గడియారం సెంటర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, విశ్వబ్రాహ్మణ-మనుమయ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, నాయకులు పర్వతం అశోక్, చొల్లేటి రమేష్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గుంటోజు బ్రహ్మచారి, తాడోజు శ్యాంసుందర్, విజయ్, సత్యనారాయణ, శ్రీకాంతాచారి సోదరుడు కాసోజు రవి, దామోదరాచారి, భాస్కర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

నల్లగొండ విద్య: శ్రీకాంతాచారి జయంతిని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఇన్‌చార్జి కొండేటి మురళి, లింగంపల్లి నవీన్, జానయ్య, తీగల రాజు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి కార్యాలయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ బాధ్యులు విఘ్నేశ్వర్‌రెడ్డి, నాయకులు శంకర్, నర్సింహారావు, నివాస్, నరేష్, నాగరాజు, మనోజ్, సురేష్, హరీష్, శివ, బాలు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

20న తిప్పలమ్మ శావ

తిప్పర్తి: మండల కేంద్రంలోని తిప్పలమ్మగూడెంలో బాలా త్రిపుర సుందరీ దేవి (తిప్పలమ్మ) శావ, బోనాల పండుగను ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు తిప్పర్తి సర్పంచ్ జాకటి మోష అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం తిప్పలమ్మ శావ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు ఉత్సవాల నిర్వహణకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఉపసర్పంచ్ జానకిరాములు, వార్డు సభ్యులు తండు నరసింహ గౌడ్, జె.రవి, ఆర్.సరస్వతి, నిర్మల, నాగరాజు పాల్గొన్నారు.

మహిళా మోర్చా కమిటీ

రామగిరి: బీజేపీ మహిళా మోర్చా పట్టణ పదాధికారుల నూతన కమిటీ నియమిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు నిమ్మల రాజశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షురాలిగా పొట్లపల్లి జయలలిత, ఉపాధ్యక్షులు నేవర్స్ నీరజ, కత్తుల సూర్యకళ, గార్లపాటి మదన, శిఖిలంభట్ల తిరుమలమ్మ, భోనగిరి శ్రీలక్ష్మి, అండాలు, ప్రధాన కార్యదర్శి గడ్డం సరిత, కార్యదర్శులు చిలుకూరి విమలమ్మ, వైద్యం శ్రీలత, సట్టు రమాదేవి, సురిగిరెడ్డి దశరథ, ఆవుల మల్లమ్మ, కోశాధికారి బాణాల మంజుల, కార్యవర్గ సభ్యులుగా గడగోజుకవిత, రేగులగడ్డ పద్మ, జ్యోతి, కవిత, రేణుక తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

మునిసిపల్ ఉద్యోగులకు అవార్డులు

రామగిరి: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ముందు వరుసలో ఉంచటంతో పాటు ఇతర అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషించిన నలుగురు మునిసిపల్ ఉద్యోగులకు స్వాతంత్ర్య వేడుకల్లో కలెక్టర్ అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో డీఈ రాములు, ఏఈ ఝాన్సీ, టీపీబీవో శివ, మెప్మా విభాగానికి చెందిన శివాజీనాయక్ ఉన్నారు.

వాడవాడలా ఎగిరిన జాతీయ పతాక


జడ్పీలో జెండాష్కరణ చేసి సెల్యూట్ చేస్తున్న జడ్పీ చైర్మన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు పార్టీ కార్యాలయాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న పోరాట యోధుల గురించి స్మరించుకున్నారు.

రామగిరి: జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవ రణలో జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో హనుమానాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీలో... డీసీసీబీలో డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌లో... డీసీఎంఎస్ కార్యాలయంలో చైర్మన్ జిల్లెపల్లి వెంకటేశ్వర్లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో ... బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, శ్రీరామోజు షణ్ముఖ, శ్యాంసుందర్, నూకల వెంకటనారాయణరెడ్డి, బండారు ప్రసాద్, సాంబయ్య, రాజశేఖర్‌రెడ్డి, జివి.యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో... పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పున్న కైలాస్, రవీందర్‌రెడ్డి, పెరిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో... పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కేతావత్ బీల్యానాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, పిల్లి రామరాజు, లొడంగి గోవర్ధన్, మిర్యాల యాదగిరి, స్వామిగౌడ్, మాదగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యాలయంలో... టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జమాల్‌ఖాద్రి, పున్న గణేష్, షబ్బీర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘ భవన్‌లో... పద్మశాలి సంఘ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మిర్యాల యాదగిరి, మిర్యాల సోమయ్య, దుడుకు లక్ష్మీనారాయణ, సిరిప్రోలు రమేష్ నేత, పాండు, వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో... యాదవ సంఘం భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లొడంగి గోవర్ధన్, పల్లెబోయిన కాశీరాం, చీర పంకజ్‌యాదవ్, పర్వతాలు, అల్లి వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ

ఎందరో యోధుల త్యాగాల ఫలితం...

తిప్పర్తి: ఎందరో యోధులు, త్యాగధనుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎంపీపీ పాశం రాంరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జడ్పీటీసీ తండు సైదులుగౌడ్‌తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో పాల్గొనాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ పందిరి వెంకటేశ్వర మూర్తి, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, ఏవో అమరేందర్‌గౌడ్, సర్పంచ్ జాకటి మోష, కిన్నెర అంజి, లక్ష్మణ్‌రావు, పాశం సంపత్‌రెడ్డి, నరసింహగౌడ్, వార్డెన్ అంజయ్య, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో...

మాడ్గులపల్లి: మండలకేంద్రంలోని అన్ని కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పది పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన చెర్వుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థికి సర్పంచ్ గడ్డం కర్ణాకర్‌రెడ్డి నగదు బహుమతి అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, డీటీ హేమలత, ఆర్ఐ ప్రసాద్, ఎస్ఐ సురేష్‌గౌడ్, ఏవో అర్చన, పశువైద్యాధికారిణి యామిని, సర్పంచ్ పుల్లెంల సైదులు, భార్గవ్, కొండల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండలంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య, తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ నర్సింహులు, ఏఈ శంకరయ్య, ఏఈ నర్సింహారెడ్డి, ఏవో కీర్తి, డాక్టర్ పవన్ కుమార్ వారి కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యాలయాల్లో జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.


ఆర్డీవో కార్యాలయంలో జెండావిష్కరణ చేసిన ఆర్డీవో

ఎల్లమ్మ ఆలయానికి

కొనసాగుతున్న భక్తుల రద్దీ

కనగల్: మండలంలోని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగుతుంది. శ్రావణమాసం చివరి మంగళవారం కావటంతో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ, అభిషేక పూజలను నిర్వహించారు. సారే, చీర ఒడి బియ్యాలను అమ్మవారికి సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు పోసి నాగపడిగలకు మొక్కుకున్నారు. కోరికలు కోరుతూ ముడుపులు కట్టారు. శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. ఆయా కార్యక్రమాల్లో చైర్మన్ గణేష్‌గౌడ్, ఈవో రామచందర్‌రావు, అర్చకులు నాగోజు మల్లాచారి, శ్రవణ్‌కుమారాచార్యులు, సుదర్శణాచార్యులు, పణి, నాగరాజు, శ్రీను సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, ఆంజనేయులు, ఉపేందర్ రెడ్డి, లింగస్వామి, నాగరాజు, యాదగిరి, నర్సమ్మ పాల్గొన్నారు.


ఆలయం బయట భక్తుల సందడి

ఘనంగా రాధాకృష్ణుల కల్యాణం

నల్లగొండ కల్చరల్: శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న రాధాకృష్ణ దేవాలయంలో రాధాకృష్ణుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ తృతీయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి కలశాభిషేకాలు, అర్చనలు, హోమాలు, రాధాకృష్ణుల కల్యాణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆవరణలో ఉట్ల పండుగ, భక్తి పారవశ్యంతో సాగింది. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేసి ఉత్సవాలను తిలకించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి, సభ్యులు కుంభం మల్లారెడ్డి, కర్నె వరప్రసాద్, కౌన్సిలర్ కవితావేణుగోపాల్‌రెడ్డి, అంజయ్యగౌడ్, సత్తయ్యగౌడ్ రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

భక్తివేదాంత ఇన్‌స్టిట్యూట్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో శ్రీకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు హరేకృష్ణ మహామంత్రం ధ్యానం, మహానగర సంకీర్తన, గోపూజ, శ్రీమద్భాగవత కథ, సాయంత్రం హరినామస్మరణలతో శోభాయాత్రం, సాయంత్రం 7 గంటలకు శ్రీకృష్ణ గోపబాలుర, గోపికల వేషధారణలు, ప్రముఖుల సందేశాలు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు జరిగాయి.


స్వామివారికి పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

కనగల్: మండలంలోని పర్వతగిరి, పగిడిమర్రి, పొనుగోడు తదితర గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉట్లు కొట్టే వేడుకలను యాదవసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో యవకులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు గోలి జగాల్ రెడ్డి, పులకరం క్షేత్రయ్య, నాంపల్లి నర్సింహ్మా, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గణేష్ గౌడ్, ఎంపీటీసీలు రాజీవ్, యాదయ్య, యాదవ సంఘం నాయకులు ఆవుల వెంకన్న, జోగు వెంకటేశం, సింగం సత్తయ్య, మల్లేష్, కొండ రవి, దుర్గయ్య, వెంకన్న, సత్యనారాయణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఏవో జయప్రదకు ఇన్సెంటివ్ అవార్డు

మిర్యాలగూడ రూరల్: వ్యవసాయశాఖలో తనవంతు బాధ్యతలు నిర్వహించి ఉత్తమ ఏవోగా మండల వ్యవసాయాధికారిని జయప్రద ఇన్సెంటివ్ అవార్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నేతి విద్యాసాగర్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుల సమక్షంలో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇన్సెంటివ్ అవార్డును దక్కించుకున్న సందర్భంగా పలువురు రైతులు, నాయకులు జయప్రదకు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా



ఆర్డీవో కార్యాలయంలో పతాక వందనం చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీవో



దామరచర్లలోని మండలపరిషత్ కార్యాలయంలో ..



వేములపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..

మిర్యాలగూడ: ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు కీలక పాత్ర పోషించాలని ఆర్డీవో బి. కిషన్‌రావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం డివిజన్‌స్థాయిలో చేపట్టిన పలు అభివృద్ధి పథకాల అమలుపై ప్రసగించారు. డివిజన్‌లోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 4800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న విద్యుత్‌ప్లాంట్‌కు పర్యావరణ అనుమతులు లభించినట్లు తెలిపారు. అటవి భూములు సాగుచేసుకుంటున్న 563మంది రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం జరిగిందన్నారు. డివిజన్ వ్యాప్తంగా 20021 ఆర్జీలను పరిశీలించి అర్హత కలిగిన 1024 మంది సాదాబైనామాలను క్రమబద్ధీకరిస్తూ భూమి హక్కు కల్పించామన్నారు. మిషన్‌కాకతీయ పథకంలో భాగంగా మొదటి విడతల్లో 99 చెరువులను గుర్తించగా, 74 చెరువుల పనులను రూ. 15.08 కోట్ల వ్యయంతో పూర్తిచేశామన్నారు.

● ఆర్డీవోను అభినందించిన ఎమ్మెల్యే

ఆర్డీవో బి. కిషన్‌రావుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తమసేవా అవార్డు ప్రకటించడంపై ఎమ్మెల్యే ఎన్. భాస్కర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, డీఎస్పీ రాంగోపాల్‌రావు, తహసీల్దార్ మాలి కృష్ణారెడ్డి, రఘునాథ్, మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి, భార్గవ్, మారుతిరావు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్/అర్బన్: పట్టణంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆర్డీవో బి. కిషన్‌రావు, మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కమిషనర్ సత్యబాబు పాల్గొన్నారు.

● డీఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ సురభి రాంగోపాల్‌రావు, సీఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, సాయిఈశ్వర్‌గౌడ్, రవీందర్, ఎస్‌ఐలు విజయ్‌కుమార్, రమాంజనేయులు, శేఖర్, సర్దార్‌నాయక్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

● స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా న్యాయస్థాన ఆవరణలో జాతీయజెండాను జిల్లా అదనపు న్యాయమూర్తి ఎం. అజితసింహారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శైలజాదేవి, సి. పావని, శోభారాణి, లక్ష్మీనారాయణ, ఆర్డీవో బి. కిషన్‌రావు, డీఎస్పీ రాం గోపాల్‌రావు, అధ్యక్షుడు పి. రవీంద్రారెడ్డి, పాల్గొన్నారు. సబ్‌జైల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో సబ్‌జైలర్ అంజయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఖైదీలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

● టీడీపీ కార్యాలయంలో..

టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో రాష్ట్రకార్యదర్శి సాధినేని శ్రీనివాసరావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బి. మంగ్యానాయక్, వెంకటేశ్వరరావు, సత్యం, శ్రీనివాస్, రామలింగయ్య, నరేందర్‌బాబు, సుధర్శన్‌గౌడ్, రామకృష్ణం రాజు, మదార్, మచ్చ సైదులు, పట్టెం శ్రీనివాస్, గోపాలకృష్ణ, వెంకన్న, వెంకట్‌రెడ్డి, చిట్టిబాబు, నానక్ సింగ్, కన్నారెడ్డి, రవికుమార్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సందీప్ పాల్గొన్నారు.

● టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొలిశెట్టి సైదులు, నజీరొద్దీన్‌బాబా, వెంకన్న గౌడ్, నర్సింహ, ముత్తయ్య, వెంకన్న, బుచ్చిరెడ్డి, నాగయ్య, అభిషేక్, పాల్గొన్నారు.

● కాంగ్రెస్ కార్యాలయంలో..

కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కె. శంకర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కైలాబ్‌నాయక్, ఎంఏ కరీం, పగిడి రామలింగయ్యాయా దవ్, పొదిల శ్రీనివాస్, బసవయ్యగౌడ్, బక్కారెడ్డి, ఇబ్రాయిల్, శౌరీ, ఎంఏ సలీం, ఆరీఫ్, పర్వేజ్, వెంకన్న, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

● బీజేపీ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య వేడుకలను బీజేపీ కార్యాలయంలో పాదూరి కరుణ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, చంద్రమౌళి, కమలాకర్‌రెడ్డి, బంటుగిరి, సైదులు, రవి బా బు, శ్యామ్ మనోజ్, శ్రీనివాసరెడ్డి, సాయి, తరుణ్, రాజేష్, కిరణ్, ఉదయ్, ప్రతాప్ పాల్గొన్నారు.

● రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో..

పట్టణంలోని రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు కర్నాటి రమేష్ పతాకావిష్కరణ గావించారు. కార్యక్రమంలో గుడిపాటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రంగయ్య, నాగేశ్వరరావు, లింగయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

● పట్టణంలోని గ్రంథాలయంలో..

మేరెడ్డి రాంచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారిని చంద్రకళ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో గ్రంథాలయాభివృద్ధికమిటీ సభ్యులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి(దామరచర్ల) : దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లో మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. అడవిదేవులపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీకే ప్రమీల, ఎస్ఐ శివకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. దామరచర్లలో తహసీల్దార్ గణేష్, ఎంపీపీ కూరాకుల మంగమ్మచిన్నరామయ్య, ఎస్ఐ రామన్‌గౌడ్, ఏపీఎం లక్ష్మినారాయణలు జెండా ఎగురవేశారు. దామరచర్లలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఉ మాదేవి, వైస్‌ఎంపీపీ కొందూటి మాధవిసిద్దయ్య, సర్పంచ్ వరలక్ష్మివీరకోటిరెడ్డి, పాల్గొన్నారు.

దామరచర్ల మండలకేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు.

వేములపల్లి: మండలంలోని రావులపెంట ఉన్నత పాఠశాలలోని స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రముఖ శాస్త్రవేత్త దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో రాంచద్రయ్య, వెంకయ్య, దామోదర్, సైదులు, మక్లా, నాగలక్ష్మి, సునంద పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి(దామరచర్ల) : మండలంలోని మొల్కచెర్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంనాయక్ మంగళవారం నల్లగొండలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుల చేతుల మీదుగా జిల్లాస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ అవార్డును అందుకున్నారు.

వేములపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త బండారు కృష్ణయ్య విద్యార్థులకు నోటు పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జడ రాములు యాదవ్, మాజీ సర్పంచ్ రేగంటి రవీందర్‌రెడ్డి, కాజానజీరుద్దీన్, మునీశ్వర్, వెంకన్న, అయ్యప్పరెడ్డి, కృష్ణయ్య, పద్మావతి, కోటిరెడ్డి, కొండల్‌రెడ్డి, భగవాన్, కేఎల్‌ఎన్‌చార్యులు, సైదిరెడ్డి, సలీమ్, లలిత తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నామిరెడ్డి రవీనా కరుణాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మాగోవింద్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ దేశ్యానాయక్, వైద్యాధికారి సతీష్ కుమార్ జెండావిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, యల్లారెడ్డి, పుట్టల సత్యవతి, ఎంఆర్‌వో నిర్మల, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ బహుకరణ

మిర్యాలగూడ రూరల్: మండలంలోని ఆలగడప గ్రామంలో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను రిటైర్డ్ తహసీల్దార్ దేవెళ్ల సత్యనారాయణ, పద్మ దంపతులు బహుకరించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పూర్వ విద్యార్థి ఎస్ఐ శివచంద్ర, శ్వేత దంపతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, ఎస్‌ఎమ్‌సీ చైర్మన్ యార సైదులు, వైస్ చైర్మన్ సునిత తదితరులున్నారు.

● స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల దనుంజయ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బిల్డింగ్ అండ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.



టీడీపీ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న శ్రీనివాసరావు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్

మహనీయుల అడుగుజాడల్లో పయనం

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ విద్యాసాగర్

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

ప్రపంచ చరిత్రలో ఆగస్టు 15కు విశిష్ట స్థానం ఉందని, 2 శతాబ్దాల విదేశీయుల నిరంకుశ పాలన నుంచి బయటపడి స్వేచ్ఛ వాయువు పీల్చిన రోజని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాలో భారీగా పథకాలు అమలు చేస్తోందన్నారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగమే ప్రముఖ పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అందుకు రుణమాఫీ పథకం కింద జిల్లాలో 2లక్షల 62వేల మంది రైతుల ఖాతాల్లో నాలుగు విడతల్లో వంద శాతం నిధులు అంటే రూ.1300 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.1545 కోట్లను పంట రుణాలుగా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకూ రూ.850 కోట్లు పంపిణీ చేశామన్నారు. డ్రిప్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, ఇతర రైతులకు 90, పెద్ద రైతులకు 80 శాతం రాయితీతో ప్రోత్సాహాలు ఇస్తున్నట్టు చెప్పారు.

● గొర్రెల పథకం కింద జిల్లాలో 2900 యూనిట్లు, 112 గ్రామాల్లో వంద శాతం పంపిణీ చేశామన్నారు. దానికి రూ.30కోట్లు ఇచ్చామన్నారు.

● మత్స్యకారుల అభివృద్ధికి ఈ ఏడాది 1676 చెరువుల్లో 5 కోట్ల చేప పిల్లలను వంద శాతం రాయితీతో సాకేందుకు సిద్ధం చేశామన్నారు. కేజీకల్చర్‌ను నాగార్జునసాగర్‌లో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని, 20 యూనిట్ల ఏర్పాటుకు పెద్దమునిగాలలో ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి స్థలం ఎంపిక చేశామన్నారు. నకిరేకల్ పట్టణంలో చేపల మార్కెట్ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరయ్యాయన్నారు.



జాతీయగీతం ఆలపిస్తున్న నేతి విద్యాసాగర్, కలెక్టర్, జేసీ, ఎస్పీ తదితరులు

● మిషన్ కాకతీయ పథకం మూడు విడతల్లో 1205 చెరువుల పనులకు రూ.453 కోట్లతో పరిపాలన ఆమోదం లభించిందని, ఇప్పటి వరకు రూ.137 కోట్లతో రూ.695 పనులు పూర్తి చేశామన్నారు.

● రూ.3వేల కోట్ల అంచనా వ్యయంతో మూడు సెగ్మెంట్లను మంజూరు చేసి మిషన్ భగీరథ పనులను ప్రారంభించామని, 3400 కిలోమీటర్ల పైప్‌లైన్, 99 స్ట్రక్చర్ల పనులతో 70 శాతం పూర్తి కాగా మిగిలినవి ప్రగతిలో ఉన్నాయన్నారు.

● ఈ ఏడాది ఖరీఫ్ పంటకు ఎగువ కాల్వల ద్వారా 2.20లక్షల ఎకరాలకు, దిగువ కాల్వ ద్వారా 50వేల ఎకరాలకు, బి.వెల్లంల ప్రాజెక్టు ద్వారా మరో 50వేల ఆయకట్టు సేద్యానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

● ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు డిండి ఎత్తిపోతల పథకాన్ని ఏపట్టామని, దీని ద్వారా 3.41లక్షల ఎకరాలు కూడా సాగులోకి వస్తామని, ఇప్పటి వరకు 5వేల ఎకరాల భూసేకరణ పూర్తికాగా, రూ.4637 కోట్లకు టెండర్లు ఖరారయ్యాయని తెలిపారు.

● టీఎస్ ఐ-పాస్ కింద 90 పరిశ్రమల్లో రూ.256కోట్ల పెట్టుబడులు పెట్టి 4600 మందికి ఉపాధి కల్పించామని, టీ-ప్రైడ్ పథకం ద్వారా ఇప్పటి వరకు 151 పరిశ్రమలు ఏర్పాటు చేయించి రూ.3.56కోట్లు రాయితీగా ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు.

● యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను మూడేళ్లలో పూర్తిచేస్తామని, వీర్లపాలెం ఫారెస్ట్ బ్లాకులో 4676 ఎకరాల్లో దీని ఏర్పాటుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చిందన్నారు.

● అమృత్ పథకంలో భాగంగా నల్లగొండ, మిర్యాలగూడ పట్టణాలకు రూ.160 కోట్లు మంజూరయ్యాయని, దీన్ని మిషన్ భగీరథతో అనుసంధానం చేసినట్టు చెప్పారు. భూగర్భ డ్రైనేజీలకు రూ.93 కోట్లు మంజూరయ్యాయని, 90 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు.

● 89 పంచాయతీల్లో 13,713 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా, 3387 పూర్తి చేశామని, మరో 3158 పురోగతిలో ఉన్నాయన్నారు.

● అమ్మఒడి, కేసీఆర్ కిట్‌లో భాగంగా నాలుగు విడతలుగా నగదు ప్రోత్సాహకాలు ఇచ్చామని, 1319 కేసీఆర్ కిట్లు పంపిణీ చేశామన్నారు. ఆరోగ్యశ్రీ కింద 15,061 మందికి చికిత్సలు అందించగా, రూ.38.63కోట్లు ఖర్చు చేశామని, జిల్లా కేంద్ర ప్రభుత్వఆస్పత్రిలో 550 పడకల స్థాయిని పెంచేందుకు నిర్మాణాలు పూర్తయ్యాయయని, అదేవిధంగా 150 పడకలతో ప్రత్యేక మాతా శిశు సంరక్షణ వైద్యశాల నిర్మాణ పనులు పూర్తి చేసినట్టు తెలిపారు.

● జిల్లాను సంపూర్ణ గుడుంబా రహితంగా చేశామని, గుడుంబాపై ఆధారపడ్డ వారికి జీవన భృతి కల్పించేందుకు రూ.4.58కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. అందులో ఇప్పటి వరకు 54 మందికి రూ.1.8కోట్ల విలువైన యూనిట్లు మంజూరు చేశామన్నారు.

● ఆత్మహత్య చేసుకున్న రైతుల 38 కుటుంబాలకు రూ.2.28 కోట్లు ఇచ్చామన్నారు.

వేడుకల్లో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జేసీ నారాయణరెడ్డి, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా పోలీసులకు ప్రెసిడెంట్, ఇండియన్ పోలీస్ మెడల్స్..

జిల్లా పోలీస్ శాఖలో పని చేస్తూ ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ గాలంటరీ, ఇండియన్ పోలీస్ మెడల్స్ దక్కాయి. ఇటీవలే ఆర్ఎస్ఐగా పదవి విరమణ పొందిన సయ్యద్ యూసుపోద్దీన్‌కు ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. అదే విధంగా సిమీ ఉగ్రవాదులతో అలుపెరగని పోరాటం చేసి అసువులు బాసిన ఎస్ఐ సిద్ధయ్య, కానిస్టేబుల్ చెవుగోని నాగరాజులకు ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ గాలెంటరీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా వారికి పోలీస్ శాఖ, అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.

మినీ లోకం



ఇదేదో ముందే చెప్పింటే రాజీనామా చేసేవాణ్నే కాదు మేడమ్...!

మంచి మాట

ప్రతీ ఒక్కరిలో మంచీ చెడు రెండూ ఉంటాయి. అయితే మనం ఇతరులలో మంచే చూడాలి. దానినే అలవాటు చేసుకోవాలి.



● బుద్ధుడు

సమాచారం

పింగళికి భారతరత్న ఇవ్వాలి

నల్లగొండ కల్చరల్: జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డు ప్రకటించాలని ప్రముఖ సాహితీ వేత్త వేణు సంకోజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వెంకయ్య రూపొందించిన పతాకాన్నే నిర్ధారించారని అన్నారు.

పోలీసులకు చిక్కిన సాధు

● విచారణ చేపడుతున్న పోలీసులు

మునుగోడు: రైస్‌పుల్లింగ్, రేడియేషన్ పవర్‌ల దందాలో ప్రధాన సూత్రధారుల్లో ఒకరైన సాధును ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. రెండు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రంలో సీసీఎస్ పోలీసులకు చిక్కినట్లు సమాచారం. ఇప్పటికే సాధు సోదరుడైన ప్రిన్స్ అలియాస్ ఫర్హాన్‌తో పాటు పలువురు పోలీసుల అదుపులో ఉన్నారు. కర్ణాటకకు చెందిన సదరు వ్యక్తులు కొద్ది కాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్నట్లు సమాచారం. ఆర్పీ దందాలో ప్రధాన సూత్రధారులైన వీరు పోలీసుల అదుపులో ఉండడంతో ఇప్పటి వరకు సస్పెన్స్‌లో ఉన్న కేసుకు తెరపడనుందని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ సదరు వ్యక్తులకు అనుచరులైన మరో 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ అక్రమ దందాలో భాగస్వాములుగా ఉన్న మండలానికి చెందిన ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. ఈ అక్రమ దందాపై వచ్చిన ఆరోపణల ప్రకారం కోట్లాది రూపాయాలు అమాయక ప్రజలనుంచి వసూళ్లు చేసినట్లు సమాచారం. దందాలో భాగస్వామ్యం ఉన్న నిందితులందరూ పోలీసులకు పట్టుబడిన నేపథ్యంలో అక్రమంగా వసూళ్లు చేసిన డబ్బులు ఎవరి దగ్గర ఎంత ఉంది.... ఆ డబ్బు ఎక్కడ ఉంది... ఈ కేసులో ప్రధాన పాత్రధారులు ఎవరు అనే పలు కోణాల్లో చివరి దశలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నారు. లక్షకు రూ.10లక్షలు, కోట్లు సులువుగా వస్తాయని జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆర్పీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు పత్రికల్లో కథనాలను రావడంతో ఇన్నాళ్లుగా దందాలో భాగస్వాములుగా ఉన్న పలువురు తమ వ్యాపారాన్ని నిలిపి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ అక్రమ దందాలో మహిళల పాత్ర ఉన్నట్లు తెలుస్తుంది. బాధితులను నమ్మించేందుకు బ్యాంక్ ఖాతాలు, డిపాజిట్ లాంటివి చూపించి పెద్ద మొత్తంలో వసూళ్లు చేసినట్లు సమాచారం. పోలీసులకు చిక్కిన సదరు నిందితులు మాత్రం తమ దగ్గర డబ్బులు లేవంటూ బుకాయిస్తున్నారని సమాచారం. కాగా జిల్లాలోనిపలు ప్రాంతాల్లో ఈ అక్రమ దందా నడిపించినట్లు వచ్చిన ఆరోపణల ప్రకారం సుమారు 300 నుంచి 400 మంది బాధితులు ఉన్నట్లు సమాచారం. ఆ లెక్క కోట్లలో నగదు డబ్బులను అక్రమంగా వసూళ్లుచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ అక్రమ దందాలో సదరు వ్యక్తులను పట్టుకొని పోలీసులు తుది దశ విచారణను చేపడుతున్నారు. ఈ అక్రమ దందాలో ప్రజల నుంచి వసూళ్లు చేసిన నగదు డబ్బు ఎంత, ఎవరెవరి పాత్ర ఎంత అనే ది పోలీసుల విచారణ పూర్తయ్యితేగాని తెలియని పరిస్థితి.

నిరుపేదలకు రూ.125కే విద్యుత్ కనెక్షన్

● విద్యుత్ డీఈ రుక్మారెడ్డి

నాంపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు రూ.125కే విద్యుత్ కనెక్షన్‌తో పాటు, విద్యుత్ మీటరు, సర్వీస్ వైరు, మెయిన్ బోర్డు మరియు ఎల్ఈడీ బల్బు ఉచితంగా అందజేయనున్నట్లు విద్యుత్‌శాఖ దేవరకొండ డివిజన్ డీఈ నాయిని రుక్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నాంపల్లి సబ్ డివిజన్ స్థాయి విద్యుత్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన(డీడీయూజీజేవై) పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఈ సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది గ్రామస్థాయిలో విద్యుత్ సదుపాయం లేని నిరుపేదల గృహాలన్నింటికీ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సిందిగా సూచించారు. ఇందుకోసం లబ్ధిదారులు తెల్లరేషన్ కార్డు, ఆధార్ ఫొటోస్టాట్, రెండు పాస్‌ఫొటోలు, రూ.125లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డివిజన్ స్థాయిలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ కనెక్షన్ లేని నిరుపేదలకు అవగాహన కల్పించి డీడీయూజీజేవై పథకం సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఏడీఈ జాన్‌రెడ్డి, నాంపల్లి, చింతపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు మండలాల ఏఈలు రాంజేందర్‌సింగ్, మదన్‌మోహన్‌రెడ్డి, విజయ్ ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈ రుక్మారెడ్డి

సామాజిక సేవలో అలీకి రాష్ట్ర ఉత్తమ అవార్డు

మాడ్గులపల్లి: మండలంలోని ఇందుగుల గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు ఉస్మాన్‌కు ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా సామాజిక సేవ విభాగంలో అవార్డు పొందారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రశంసాపత్రాన్ని అందజేశారు. బోరుబావిలో పడిపోయిన వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాల సహాయంలో గమనించే నూతన విధానాన్ని ఉస్మాన్ కనుగొన్నారు. అంతే కాక బయటికి తీసేందుకు నిస్వార్థంగా పనిచేస్తారు. ఉస్మాన్‌ను జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, సర్పంచ్ కట్టా అనురాధ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్థులు అభినందించారు.



డిప్యూటీ సీఎం నుంచి అవార్డు అందుకుంటున్న అలీ

తట్టుకునేలా...

విద్యార్థులకు ఎంఆర్ టీకా



- ఉచితంగా ఇవ్వనున్న కేంద్ర ప్రభుత్వం
- 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులందరికీ..
- ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ
- రేపు లాంఛనంగా ప్రారంభం
- వచ్చే నెల 23 వరకు ముమ్మరంగా కార్యక్రమం
- వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

(నల్లగొండ అర్బన్, సూర్యాపేట కలెక్టరేట్, యాదాద్రి)

సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యకర దేశాన్ని తీర్చిదిద్దాలంటే భావిభారత పౌరులైన చిన్నారులను ప్రాణాంతక అంటువ్యాధుల నుంచి కాపాడాలి. అందులో భాగంగా చిన్నారులకు తట్టు వ్యాధి సోకకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైద్య పరిభాషలో మీజిల్స్ రూబెల్లాగా వ్యవహరించే ప్రాణాంతకమైన ఈ వ్యాధి నుంచి కాపాడేందుకు యూనిసెఫ్, డబ్ల్యూహెచ్‌వో నూతనంగా రూపొందించిన రూబెల్లా(ఎంఆర్) టీకాను చిన్నారులకు ఉచితంగా ఇవ్వనుంది. తొలి విడతగా దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా ఈ టీకా వేయగా సత్ఫలితాలు రావడంతో రెండో విడత మరో ఐదు రాష్ట్రాలను ఎంపిక చేశారు. రెండో విడతలో ఎంపికైన మన రాష్ట్రంలో ఈ నెల 17న గురువారం ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒకసారి ఈ టీకా వేస్తే జీవితంలో రూబెల్లా వ్యాధి దరిచేరదు. ఇప్పటి వరకు ఇచ్చిన టీకాలతో సంబంధం లేకుండా ఎంఆర్ టీకా ఇప్పించవచ్చు.

రూబెల్లా ఎలా సోకుతుందంటే..

రూబెల్లా ప్రాణాంతకమైన అంటు వ్యాధి. ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. వ్యాధి సోకిన వ్యక్తి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ఇతరులకు సంక్రమిస్తుంది. ఈ వ్యాధి సోకడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చిన్నపిల్లలకు రూబెల్లా వ్యాధి అధికంగా వస్తుంది. ఈ వ్యాధి బారిన పడి చాలా మంది చిన్నారులు మృత్యువాత పడుతున్నారు. ఒకసారి రూబెల్లా టీకా వేస్తే జీవితంలో తిరిగి ఈ వ్యాధి వచ్చే అవకాశం లేదు. ఒకవేళ గర్భిణికి వ్యాధి సోకితే కడుపులోనే పిండం చనిపోయే అవకాశం ఉండటమే గాక పుట్టే పిల్లలకు అంగ వైకల్యం సోకుతుంది. ఈ వ్యాధి నాడీ మండల వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీంతో బుద్ధి మాంద్యం, కంటిచూపు మందగిస్తుంది.

ఉమ్మడి జిల్లాలో 8,53,755 మంది చిన్నారులు

రూబెల్లా టీకా 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ వేస్తారు. ఈ టీకా వల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఉండవు. ఒక్కసారి టీకా వేయిస్తే జీవిత కాలంలో వ్యాధి దరిచేరదు. నల్లగొండ జిల్లాలో 4,44,860 మంది చిన్నారులకు ఈ టీకాను వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట జిల్లాలో 2,56,034 మంది చిన్నారులకు, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 1,52,861 మందికి, మొత్తం ఉమ్మడి జిల్లాలో 8,53,755 మందికి టీకాలు వేయనున్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు రూబెల్లా టీకాలు ఇస్తారు. కార్యక్రమం ప్రారంభమైన మొదటి రెండు వారాలు అన్ని పాఠశాలల్లో, మూడో వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేస్తారు. నాలుగో వారం మారుమూల ప్రాంతాలు, ఊరి బయట నివసించే సంచార జాతుల వారిని గుర్తించి టీకా వేస్తారు. ఐదో వారం నాలుగు వారాల కార్యక్రమంలో టీకా వేయించుకోని వారిని గుర్తించి అందరికీ టీకాలు వేస్తారు.

వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర ఏర్పాట్లు

రూబెల్లా టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర ఏర్పాట్లు చేసింది. విద్యాశాఖ, ఐసీడీఎస్, ఇతర శాఖల సమన్వయంతో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 257 ఉప కేంద్రాలు, 2,061 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 2,093 అంగన్‌వాడీ కేంద్రాల్లో రూబెల్లా టీకాలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. 515 మంది ఏఎన్‌ఎంలు టీకాలు వేసేందుకు శిక్షణ పొంది సిద్ధంగా ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 22 పీహెచ్‌సీలు, మూడు అర్బన్ హెల్త్‌సెంటర్లు, రెండు ఏరియా ఆస్పత్రులు, 171 సబ్ సెంటర్లలో టీకా వేసేందుకు ఏర్పాట్లు చేశారు. 1277 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 1209 అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేయనున్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 18 పీహెచ్‌సీలు, 3 కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు, ఒక ఏరియా ఆస్పత్రి, 129 సబ్ సెంటర్లలో టీకా వేసేందుకు ఏర్పాట్లు చేశారు. 1006 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 864 అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల సహకారంతో ఇతర శాఖల సమన్వయంతో టీకా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.

రూబెల్లా లక్షణాలు



- వ్యాధి సోకిన పిల్లలకు చర్మం కంది పోవడం లేదా ఎరుపు రంగులోకి మారుతుంది.
- చర్మంపై బొబ్బలు రావడం, తీవ్రమైన జ్వరం, వాంతులు, విరేచనాలు అవుతాయి.
- శరీరం నీరసిస్తుంది.
- కళ్ల ఎర్రబారి నీరు కారుతుంది.
- ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేదంటే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుంది.

ప్రణాళికాబద్ధంగా...

రూబెల్లా టీకాను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో వేస్తారు. ప్రణాళికాబద్ధంగా ప్రతి విద్యాసంస్థకు ఒక రోజు టీకా వేసే తేదీని ముందుగానే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రినిపాల్‌కు తెలియజేస్తారు. నిర్దేశించిన తేదీ ప్రకారం విద్యాసంస్థకు అందులో చదివే విద్యార్థులందరూ హాజరయ్యేలా వారు చూడాలి. ప్రతి ఒక్కరికీ విధిగా రూబెల్లా టీకా వేయించేలా వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలకు టీకా వేయించేందుకు ముందుకు పంపాలి.

పిల్లలందరికీ విధిగా టీకా వేయించాలి



రూబెల్లా టీకాను వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితోపాటు విద్యాశాఖ, ఐసీడీఎస్, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ టీకా చిన్నారులకు ఒక వరం. రూబెల్లా టీకాను నిర్దేశించిన వయసు పిల్లలందరికీ తల్లిదండ్రులు విధిగా వేయించాలి. ఈ టీకా ఒకసారి వేస్తే జీవితంలో వ్యాధి రాదు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.

- ఎబి.నరేంద్ర, జిల్లా శిశు ఆరోగ్య టీకాల అధికారి, నల్లగొండ

మూడో అర్చకుడిపై విచారణకు రంగం



దేవరకొండలో అక్షరాభ్యాసం చేయిస్తున్న బాసర పురోహితులు (ఫైల్)

- బాసర విగ్రహ వివాదంపై దేవరకొండలో చర్చ

దేవరకొండ: దేవరకొండలో జరిగిన అక్షరాభ్యాసంలో పాల్గొన్న బాసర సరస్వతీ ఆలయానికి చెందిన మూడో అర్చకుడిపై విచారణకు రంగం సిద్ధమైంది. జూలై 28న దేవరకొండలోని ప్రైవేట్ పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమానికి బాసర దేవాలయానికి చెందిన ముగ్గురు పండితులు హాజరయ్యారని 'ఆంధ్రజ్యోతి' మంగళవారం వెలుగులోకి తెచ్చింది. దీంతో పోలీసు, దేవదాయశాఖ అధికారులు ఆ కోణంలో దేవరకొండకు వచ్చి ప్రైవేట్ పాఠశాలలో విచారణ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. సరస్వతి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆగమశాస్త్రానికి విరుద్ధంగా ప్రధాన అర్చకులు తీసుకువచ్చారన్న విషయం వెలుగులోకిరావడంతో దేవదాయశాఖ అధికారులు ఇప్పటికే ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్, ప్రణవ్‌శర్మలను సస్పెండ్‌చేశారు. కాగా మూడో అర్చకుడు కూడా అక్షరభ్యాస కార్యక్రమానికి హాజరయ్యారనే విషయం వెలుగులోకి తేవడంతో ఆయనపైనా చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. దేవరకొండ అక్షరభ్యాస కార్యక్రమానికి ఎంతమంది పూజారులు హాజరయ్యారు, అందుకుగల కారణాలను పూర్తిస్థాయిలో విచారించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. బాసర అమ్మవారి ఉత్సవ విగ్రహం దేవరకొండకు తరలింపు అంశం రోజుకో మలుపు తిరుగుతుండడంతో దేవరకొండ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. అందుకు ప్రోత్సహించిన అధికారులు, అధికార పార్టీ నాయకులు సైతం ఆందోళన చెందుతున్నారు.

రిజర్వాయర్ పనులను అడ్డుకున్న రైతులు



ఎక్స్‌కవేటర్ల ఎదుట కూర్చొని పనులను అడ్డుకున్న రైతులు


చింతపల్లి: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చింతపల్లి రిజర్వాయర్ వద్ద చేపట్టిన కట్ట పనులను రైతులు మంగళవారం అడ్డుకున్నారు. నసర్లపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల సరిహద్దున అధికారులు ఎక్స్‌కవేటర్ల సహాయంతో కట్ట పనులు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న రిజర్వాయర్ కింద భూములు కోల్పోయే రైతులు అక్కడికి చేరుకొని వెళ్లి పనులను అడ్డుకున్నారు. ఎక్స్‌కవేటర్ల ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న రిజర్వాయర్ ఈఈ రమేష్‌కుమార్, తహసీల్దార్ ఎం.దేవదాస్‌లు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. రైతులకు నష్టపరిహారం ఇస్తామని పనులకు అడ్డ తగలవద్దని కోరారు. ఎకరానికి రూ.10 లక్షలు నష్టపరిహారం ఇచ్చేంత వరకు పనులు అడ్డుకుంటామని రైతులు ససేమిరా అనడంతో ఫోన్‌లో కలెక్టర్‌తో మాట్లాడిస్తామని అధికారులు చెప్పినప్పటికీ వారు అంగీకరించలేదు. చేసేదేమిలేక ఎక్స్‌కవేటర్లను అధికారులు వెనక్కు పంపారు. తగిన నష్టపరిహారం ఇచ్చేంతవరకు రిజర్వాయర్ పనులు జరగనిచ్చేది లేదని రైతులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బైకాని రాములు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, వెంకటయ్య, అంజయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణ, చిన్న మల్లయ్య, నర్సింహ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు) (115.94 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 554 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 663 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 663 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.30 అడుగులు
ఇన్‌ఫ్లో : 780 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.45 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 10000 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20.2 అడుగులుగా నమోదైంది.

అన్నదాతకు ఆదరువు

- సీఎంతో మాట్లాడేందుకు 100 మంది రైతుల ఎంపిక
- పంట పెట్టుబడి పథకంపై నేరుగా రైతులతో చర్చించనున్న కేసీఆర్
- ఆ తర్వాత అమలు కోసం మార్గదర్శకాల జారీ

(సంస్థాన్‌నారాయణపురం)



అందరికీ అన్నం పెట్టే రైతులు పంటల సాగుకు పెట్టుబడులు దొరక్క బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చాలా మంది పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారుల వద్ద ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో అన్నదాతలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొనుగోలుకు అవసరమయ్యే ఖర్చులను ఎకరాకు పంటకు రూ.4వేల చొప్పున చెల్లించేందుకు ముందుకొచ్చింది. ఇందుకోసం ఇప్పటికే సమగ్ర సర్వే ఆధారంగా రైతులు సాగు భూమి వివరాలను సేకరించిన ప్రభుత్వం వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తోంది. ఈ పథకం అమలుతో రైతులతో నేరుగా మాట్లాడాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇందుకు గాను సీఎంతో మాట్లాడేందుకు జిల్లాలో ఇప్పటికే వంద మంది రైతులను వ్యవసాయశాఖ రైతులు ఎంపిక చేశారు.

వ్యవసాయమే ప్రజలకు జీవనాధారం

జిల్లాలో 334 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 62,589మంది రైతులు ఉన్నారు. ఇందులో 43,994 మంది పురుషులు, 18,594 మంది స్త్రీలు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,59,549 హెక్టార్ల భూమి ఉంది. ఇందులో 1,21,203 హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉంది. 1,02,288 హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రధానంగా వరి, పత్తి, కంది లాంటి పంటలు సాగు చేస్తుంటారు. వీరందరికీ ఖరీఫ్‌లో ఎకరాకు రూ.4వేలు, రబీలో ఎకరాకు రూ.4వేలు పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం అందించనుంది. క్షేత్ర స్థాయిలో పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులతో చర్చించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ అధికారులు గ్రామ, మండల స్థాయిలో తోటి రైతులకు సహకరిస్తూ వ్యవసాయంపై మంచి పట్టు ఉన్న వారిని ప్రతి మండలానికి 8 నుంచి 10 మంది చొప్పున ఎంపిక చేశారు. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాల ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం పథకం మార్గదర్శకాలను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

రిసోర్స్ పర్సన్ల నియామకం

పంటల వారీగా పంట కాలనీలను విభజించి గ్రామ కమిటీ, మండల కమిటీ, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీలో రైతులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, విశ్రాంత వ్యవసాయ అధికారులను నియమించనున్నారు. ఈ కమిటీలో వారిని రిసోర్స్ పర్సన్‌గా ఏర్పాటుచేసి వారి ద్వారా రూ.8వేల పెట్టుబడి అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. వీరు క్షేత్రస్థాయిలో రైతులు ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లో ఎన్ని పంటలు పండిస్తున్నారో పరిశీలిస్తారు. తర్వాత రైతుల ఖాతాలో పెట్టుబడి డబ్బులు జమ చేస్తారు. ఈ పథకం అమలు పక్కాగా జరిగితే జిల్లాలో అన్నదాతలకు ఎంతో ఊరట కలగనుంది. పెట్టుబడికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే దుస్థితి నుంచి విముక్తి లభించనుంది.

100 మంది రైతులను ఎంపిక చేశాం

- హరినాథ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి

పెట్టుబడి సాయానికి సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా నుంచి 100 మంది రైతులను గుర్తించాం. గుర్తించిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. వీరు త్వరలో ముఖ్యమంత్రితో జరిగే చర్చల్లో పాల్గొననున్నారు.



స్వామి నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారులు



దర్శన క్యూలైన్లలో వేచివున్న భక్తులు

యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ

- క్షేత్రపాలకుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ
- స్వామి సేవలో జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి
- నిత్య ఆదాయం రూ.16.04లక్షలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి క్షేత్రంలో పవిత్ర శ్రావణమాసం, వరుస సెలవులు రావడంతో మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. స్వామి దర్శనాలు.. మొక్కుపూజల నిర్వహణకు క్యూలైన్లలో బారులు తీరారు. ధర్మదర్శనాలలో 2 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తుల సంచారంతో ఆలయ మండపాలు, తిరువీధుల్లో సందడి వాతావరణం నెలకొంది. దర్శనానంతరం స్వామివారి ప్రసాదాల విక్రయశాల వద్ద క్యూలైన్లలో వేచివుండి ప్రసాదాలను కొనుగోలు చేశారు. మంగళవారంమైనా భక్తులు అధిక సంఖ్యలో వ్రతపూజుల చేపట్టారు. సుమారు 224 మంది దంపతులు సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా పాతగుట్ట ఆలయంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. ప్రధానాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ఆర్జిత సేవత్సోవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆంజనేయుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజ, స్వామికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కొండపైన పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామిని వేద మంత్రాలు, పంచామృతాలతో అభిషేకించారు. సింధూరం, వివిధ పూల మాలలతో అలంకరించి తమలపాకులతో సహస్రనామార్చనలు జరిపారు. వడపప్పు, పానకం, బూరెలు, అరటిపండ్లు నివేదన చేసి భక్తులకు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధానాలయంలోని స్వయంభూమూర్తులను, బాలాలయ కవచమూర్తులను ఆరాదించారు. నిజాభిషేకం, తులసి అర్చనలు చేసి హోమ పూజలు చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి నిత్య కల్యాణోత్సవాన్ని ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. అనుబంధ శివాలయంలో ముక్కంటికి స్మార్త పద్ధతిలో ఆరాధనలు కొనసాగాయి. ఆలయ వ్రతత మండపంలో సత్యదేవుడిని కొలుస్తూ భక్తులు వ్రతపూజలు జరిపారు.

స్వామి సేవలో జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి

స్వామిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర జెన్‌కో డైరెక్టర్ కేఆర్‌కే రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ బాలాలయంలోని కవచమూర్తుల వద్ద అష్టోత్తరపూజలు చేపట్టారు. ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు గజ్వేల్ రఘు, రాజన్‌బాబు, సిబ్బంది శ్రీకాంత్, నర్సింగ్, శ్రీనివాస్ ఉన్నారు.

నిత్య ఆదాయం రూ.16.04 లక్షలు

స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.16,04,356 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.1,16,974, ప్రత్యేక దర్శనాల ద్వారా 4,66,350, వ్రత పూజల ద్వారా 1,12,000, కల్యాణకట్ట ద్వారా 36,000, గదుల విచారణశాఖ ద్వారా 77,350, ప్రసాదాల విక్రయం ద్వారా 5,91,920, శాశ్వతపూజల ద్వారా రూ.6,000 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

భక్తుల సౌకర్యాలపై దృష్టి పెట్టాలి : ఈవో గీతారెడ్డి

కొండపైన అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో స్వామి దర్శనాల కోసం విచ్చేసే భక్తులకు కల్పించే సౌకర్యాలపై దేవస్థాన సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని దేవస్థాన ఈవో గీతారెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేవస్థాన ప్రధాన కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేదమంత్రాలతో దేవస్థాన అర్చకులు వేడుకలను సంప్రదాయరీతిలో ప్రారంభించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా దేవస్థానంలో ఉత్తమంగా విధులు నిర్వర్తించిన సీనియర్ అసిస్టెంట్ కృష్ణస్వామి, జూనియర్ అసిస్టెంట్ బి.శంకర్‌లను ఈవో గీతారెడ్డి ఘనంగా సన్మానించారు. దేవస్థానం నిర్వహిస్తున్న సంస్కృత విద్యాపీఠం విద్యార్థులకు ఆలయ ఉద్యోగి మేడి శివకుమార్ ఆర్థిక సాయం అందజేశారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి

కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవోలు ఆకునూరి చంద్రశేఖర్, దోర్బల భాస్కరశర్మ, రామ్మోహన్, సిబ్బంది, సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు, ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలి

● రెడ్‌క్రాస్ ఛైర్మన్ అమరేందర్‌రెడ్డి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు

నల్లగొండ అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక బొట్టుగూడలోని నవ్య హాస్పిటల్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా భావించి రక్తదానం చేయటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయటం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసిన వారవుతారన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, దాతల దానం ద్వారానే సేకరించాల్సి ఉంటుందని అన్నారు. రక్తదానం చేయటం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఆస్పత్రి నిర్వాహకులు విధిగా సంవత్సరానికి ఒకసారైనా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నవ్య హాస్పిటల్ ఎండి డాక్టర్ చెరుకు సుహాస్, ఐఎంఏ డాక్టర్లు వసంతకుమారి, ఏసీహెచ్ పుల్లారావు, సంతోష్ మూర్తి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం : ఎంపీ గుత్తా

నల్లగొండ అర్బన్: ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నరసింహారెడ్డితో కలిసి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడిన వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి పర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం 18 మంది లబ్ధిదారులకు రూ.7లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేఖల భద్రాద్రి, స్త్రీ శిశు సంక్షేమ సంస్థ ఛైర్మన్ మాలె శరణ్యారెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు దుబ్బ అశోక్ సుందర్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మానవ వనరులను సృష్టించాలి

● ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్




జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న వీసీ హుస్సేన్

నల్లగొండ విద్య: నాణ్యమైన మానవవనరులను సృష్టించేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంజీయూలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో లభ్యమవుతున్న మానవవరులను నాణ్యమైనవిగా తీర్చిదిద్దినప్పుడే ప్రపంచంతో పోటీ పడగలుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, ప్రిన్సిపాల్స్, అధికారులు కె. అంజిరెడ్డి, ఆకుల రవి, వెంకటరమణారెడ్డి, శ్యాంసుందర్, వివిధ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.
















మువ్వన్నెల పండుగ





చిట్యాలలో...



71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ జెండాను ఎగురవేశారు. అనంతరం ప్రజాప్రతి నిధులు, పుర ప్రముఖు లను పరిచయం చేసుకున్నారు. ఈ వేడుకల్లో ప్రతి ఏడాది గౌరవ వందనంగా మార్చ్‌ఫాస్ట్ నిర్వహించే పోలీస్ సిబ్బంది మార్చ్ ఫాస్ట్ నిర్వహించకుండానే మైదానాన్ని విడిచి వెళ్లడంతో పలువురు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అదేవిధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులను పంపిణీ చేశారు.

● నల్లగొండ పరేడ్ మైదానంలో ఘనంగా జెండా పండుగ

● ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

● అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు












నాంపల్లిలో...





విద్యార్థినుల నృత్య ప్రదర్శన



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నేతి విద్యాసాగర్, కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్



నేతి విద్యాసాగర్‌నుంచి షీల్డ్ అందుకుంటున్న ఏకలవ్య పాఠశాల విద్యార్థిని నిత్యశ్రీ




విద్యార్థినుల జానపద నృత్య ప్రదర్శన, కాళికాదేవి వేషధారణలో విద్యార్థిని ప్రదర్శన

ఫొటోలు: విజయ్

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Pandtiti Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో ఐదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటీషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహుదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం



కొమ్ము సుందర్‌రాజు

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహామాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జత పరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane


చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

రంగులు వేయండి



చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : దూడ

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN GPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

SJ CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

వాడవాడల్లో జెండా వందనం



దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో...



కార్మిక సంఘాల ఆధ్వర్యంలో..



సంతోషిమాత కాలనీలో...

దేవరకొండ టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్ యువజన సంఘాలు, లైట్ మోటర్ వెహికిల్స్, గ్రంథాలయంతోపాటు వాడవాడల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో లింగ్యానాయక్, డీఎస్పీ కార్యాలయంలో రవికుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేష్, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ మంజ్యానాయక్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌తోపాటు వివిధ పాఠశాలలు, కళాశాలల్లో జెండా ఎగురవేశారు. అంతకు ముందు పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతపూని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దేవరకొండ జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహా, వైస్ ఎంపీపీ వేణుధర్‌రెడ్డి, నగరపంచాయతీ వైస్ చైర్మన్ జాన్‌యాదవ్, నగరపంచాయతీ కమీషనర్ పూర్ణచందర్‌రావు, దేవరకొండ సీఐ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో : దేవరకొండ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఉద్యోగ సంఘం అధ్యక్షుడు నర్సింహా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి.సుదర్శన్, నారాయణరెడ్డి, లింగయ్య, చంద్రమౌళి, రామచంద్రం, దేవయ్య, యాదగిరి, బుచ్చయ్య, హైజక్, జీవొత్తమ్‌రాజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, టీడీపీ పార్టీ కార్యాలయాల్లో... దేవరకొండ పట్టణంలోని కాంగ్రెస్, టీడీపీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ యూనుస్, టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు గాజుల రాజేష్ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో వడ్త్య రమేష్‌నాయక్, జగన్‌లాల్‌నాయక్, గాజుల మురళీ, గుంజ రేణుక, నారాయణ, చైతన్య, నాగేశ్వరరావు, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేరెడుగొమ్ము : స్వాతంత్ర్య దినోత్సవాన్ని నేరెడుగొమ్ము మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ క్రాంతికుమార్, మోడల్‌స్కూల్‌లో రాజు, జిల్లా పరిషతు పాఠశాలలో మల్లేశ్వర్‌నాయక్, మండలంలోని వివిధ గ్రామాలు, పాఠశాలల్లో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, చంద్రశేఖర్, సర్పంచ్ పరశురాం, ఎంపీటీసీ గిరి యాదయ్య, మాజీ సర్పంచ్ ఆరేకంటి రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చందంపేట : చందంపేట మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత గురించి ప్రచారం చేస్తు విద్యార్థులతో మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏర్పుల రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాకుబ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సతీష్‌కుమార్, ఎమ్మార్సీలో ఎంఈఓ సామ్యానాయక్, గ్రామపంచాయతీలో సర్పంచ్ సక్రి బద్యానాయక్, పీహెచ్‌సీలో డాక్టర్ ఉపేందర్, పశువైద్యశాలలో పశువైద్యాధికారి వి. రవినాయక్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

చింతపల్లి : చింతపల్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం. నాగభూషన్‌రావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. మండల పరిషత్ వద్ద ఎంపీపీ వి.రవి నాయక్, విద్యాధికారి కారాల్యయం వద్ద జడ్పీటీసీ జె.హరినాయక్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నట్వ అంజనమ్మ, పీహెచ్‌సీలో డాక్టర్ శ్రవన్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.దేవదాస్, ఐసీడీఎస్ వద్ద లావణ్యకుమారి, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ మధన్‌మోహన్‌రెడ్డి, జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రంథాలయం వద్ద వెంకటరాంరెడ్డితోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.మమతబాయితో పలువురు నాయకులు పాల్గొన్నారు.

డిండి : డిండి మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సరస్వతి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వీరకారి నాగమ్మ జాతీయ పతాకం ఎగుర వేశారు. గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ బొల్లె మంజూల, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్, వెలుగు కార్యాలయం వద్ద మండల సమాఖ్య అధ్యక్షురాలు కిష్టమ్మ, మోడల్‌స్కూల్ వద్ద కరుణాకర్‌రెడ్డి, జిల్లా పరిషతు ఉన్నత పాఠశాల వద్ద నాగేశ్వర్‌రావు, కోఆఫరేటివ్ సొసైటి వద్ద మల్లయ్య, ఏపీజీవీబీ వద్ద మేనేజర్ బలరామయ్య, సీపీఐ కార్యాలయం వద్ద బుచ్చిరెడ్డి, వాసవీ క్లబ్ వద్ద మల్లేష్ తదితరులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ శివరాంరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో కిరణ్మయి, గ్రామపంచాయతీలో సర్పంచ్ అందుగుల ముత్యాలు, బ్యాంక్‌లో మేనేజర్‌లు, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, పాలకేంద్రంలో మేనేజర్ కృష్ణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నర్ర గోపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నర్సింహా, మార్కెట్ యార్డులో కార్యదర్శి రాజేందర్, లైట్ వెహికిల్స్ కార్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యం, వీరభద్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వాహకులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. గుమ్మడవెల్లిలో ఎస్ఐ శంకర్‌రెడ్డి హరితహారంలో భాగంగా మొక్కలునాటారు.

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ కార్యాలయంలో శశికుమార్, పోలీస్‌స్టేషన్‌లో నాగేశ్వర్, ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ హిమబిందు జెండాలు ఎగురవేశారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడారం రాజమ్మ నారాయణ, మండల అధికారులు పాల్గొన్నారు.



డిండి తహసీల్దార్ కార్యాలయంలో...



చింతపల్లిలో...



చందంపేటలో...



గోవులకు తులాభారం నిర్వహిస్తున్న భక్తులు

కృష్ణాష్టమి సందర్భంగా గోవులకు తులాభారం

డిండి : కృష్ణాష్టమి సందర్భంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం షిరిడీ సాయి దేవస్థానం ఆవరణలో మంగళవారం గోమాతలకు తులాభారం జరిపారు. గోశాలలోని గోవులకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవులను అలంకరించి ప్రత్యేకంగా తయారు చేయించిన కాంటాలో ఆవులను ఉంచి వాటి బరువుకు సరితూగే విధంగా బెల్లం, ఆహార ధాన్యాలు ఒక్క వైపు త్రాసులో ఉంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ గోవులను రక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో షిరిడీసాయి ట్రస్టు చైర్మన్ పానగంటి నర్సింహా, ఎలకుర్తి రమేష్, గాదె నరేందర్, గాదె మనోహర్, కేశవులు, జూలూరి వెంకటేష్, ముచ్చర్ల విజయ్, బాల్‌రెడ్డి, పోల వెంకటేష్, ఏటి కృష్ణ, ఎలకుర్తి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగి మృతికి సంతాపం

డిండి : డిండి మండల వీఆర్‌వోగా పనిచేస్తు ఇటీవల పదవీ విరమణ చేసిన ప్రభంజన్‌రావు మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతికి డిండి మండల వీఆర్‌ఓ సంఘం సంతాపం తెలిపింది.

వాసవీ క్లబ్ కమిటీ ఎన్నిక

డిండి : డిండి పట్టణ వాసవిక్లబ్ ఎన్నికను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎలకుర్తి నవీన్, ఎలకుర్తి సంతోష్, కార్యదర్శిగా బికుమాండ్ల వినోద్, సహాయకార్యదర్శిగా సత్యం, కోశాధికారిగా బికుమాండ్ల పరమేష్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటిచేత వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ జూలూరి రమేష్‌బాబు ప్రమాణ స్వీకారం చేయించారు.

మత్స్యసహకార సంఘం అధ్యక్షుడిగా తిరుపతయ్య

డిండి : డిండి మత్ససహకార సంఘం అధ్యక్షుడుగా మంగళవారం తిరుపతయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న తవుటి కర్ణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానంలో తిరుపతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు మత్సశాఖ అభివృద్ధి అధికారి మారయ్య, అధికారులు నీరంజన్, రాజు ఉన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వేములపల్లి: మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నామిరెడ్డి రవీణకరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన నెమ్మాది యమునకు కేసీఆర్ కిట్‌ను జెడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మాగోవింద్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, వైద్యాదికారి సతీష్‌కుమార్, సీహెచ్‌వో తావునాయక్, పీహెచ్‌ఎన్ కేజీ రాణి, ఫార్మసిస్ట్ మేరి ఎలిజబెత్, స్టాఫ్‌నర్స్ శౌరీలు రమాదేవి, యుడీసీ శ్రీనివాసరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు సాధించాలి

రంగారెడ్డి

మిర్యాలగూడ రూరల్: అమరవీరుల ఆశయాలు సాధించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. రాగిరెడ్డి వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా రాయిని పాలెంలోని వీరారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో యువత ఉద్యమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికారు మల్లేష్, నాయకులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, మాలి పురుషోత్తంరెడ్డి, జగదీష్‌చంద్ర, రాంమూర్తి, మూడావత్ రవినాయక్, ఎండి అంజ ద్, ప్రకాశ్, గోవింద్‌రెడ్డి, రామిరెడ్డి, అంజయ్య, గౌతమ్‌రెడ్డి ఉన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కేసీఆర్ కిట్ అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

వేములపల్లి: మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నామిరెడ్డి రవీణకరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన నెమ్మాది యమునకు కేసీఆర్ కిట్‌ను జెడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మాగోవిందత్ తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, వైద్యాధికారి సతీష్‌కుమార్, సీహెచ్‌వో తావునాయక్, పీహెచ్ఎన్ కెజిరాణి, ఫార్మసిస్ట్ మేరి ఎలిజబెత్, స్టాఫ్‌నర్స్ శౌరీలు రమాదేవి, యుడీసీ శ్రీనివాసరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు సాధించాలి : రంగారెడ్డి



స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ రూరల్: అమరవీరుల ఆశయాలు సాధించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. రాగిరెడ్డి వీరారెడ్డి వర్ధంతి సందర్భంగా రాయిని పాలెం లోని వీరారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో యువత ఉద్యమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, మాలి పురుషోత్తంరెడ్డి, జగదీష్‌చంద్ర, రాంమూర్తి, మూడావత్ రవినాయక్, ఎండి అంజ ద్, ప్రకాశ్, గోవిందరెడ్డి, రామిరెడ్డి, అంజయ్య, గౌతమ్‌రెడ్డి ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగి మృతికి ఎమ్మెల్యే సంతాపం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి ఐటిపాముల ప్రభంజన్‌రావు మృతదేహాన్ని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ప్రభంజన్‌రావు సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు మాతంగి దాస్.ఎండీ అస్లాం, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్ తదితరులున్నారు.

యాదవసంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : యాదవసంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతినగర్ కనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నోముల నర్సింహయ్య మాట్లాడుతూ యాదవుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం భక్తులు ఉత్సాహంతో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం శ్రీకృష్ణుడి శోభాయాత్ర కోలాట ప్రదర్శనలు, ఆటాపాటలతో పట్టణ వీధుల్లో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. 2 వేల మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో అన్నభీమోజు ప్రవంతి నాగార్జునాచారి, గుడిపాటి కోటయ్య, పెద్దబోయిన వెంకటయ్య, చేగొండి మురళీయాదవ్, పొదిల వెంకటయ్య, కొమ్మన పట్టాభి, చేగొండి కృష్ణయాదవ్, బిక్షం పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

త్రిపురారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో మంగళవారం జాతీయ జెండా రెప రెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీవో సత్యప్రభ, ఎస్ఐ ఆరీఫ్, పశువైద్యాధికారి శశికళ, ఎంపీపీ ధనలక్ష్మి, సర్పంచ్ ఆలంపల్లి రమణ జానయ్య, ఏపీవో యాట వెంకటేశ్వర్లు, ఏపీఎమ్ దిలీప్‌కుమార్, సిబ్బంది తాటి శ్రీనివాస్‌లు, నర్సింహరాజు, నాయకులు అనుముల నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి, నరేందర్, రాంచంద్రయ్య, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు మంగళవారం జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. గాంధీజీగా సాయిమాధవ్‌రెడ్డి, భరతమాతగా లిఖిత, నెహ్రూగా సాయిచరణ్, తెలంగాణ తల్లిగా ప్రవళిక, సోదమ్మగా యోగిత వ్యవహరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ కందిమళ్ల దామోదర్, ఉపాధ్యాయులు వెంకట్, అహ్మద్, సైదయ్య, మల్లిఖార్జున్, సురేష్, మహేష్, యామిని, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

య్య, పోషం శ్రీనివాస్‌గౌడ్, ముజ్జా శివరామయ్య, సురభి రాంబాబు, అంజిబాబు చందునాయక్, ప్రసాద్, వర్కాల మల్లారెడ్డి, సర్దార్ రామయ్య పాల్గొన్నారు.

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు చేగొండి కృష్ణాయాదవ్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ ముత్తమ్మ, మారయ్య, చీదళ్ల శ్రీనివాస్, అరవింద్, సైదులురావుగౌతమ్, లిల్లీడెరిస్సా, శ్రీను, చంద్రకళ, ఎస్ఎమ్‌సీ చైర్మన్ రాము పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవనంలో ఆసంఘ అధ్యక్షులు పాంపాటి పాండరయ్య జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జువ్వాజి వెంకటేశం, పుల్లారెడ్డి, సైదులు, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, సత్యనారాయణశర్మ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులకు అధికారుల ఎంపిక

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన వేడకల్లో ఉత్తమ అవార్డును మండల స్పెషల్ ఆఫీసర్ మైనార్టీ జిల్లా సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, పెద్దవూర డీటీసీఎస్ లక్ష్మణ్‌బాబు, పీఏసీఎస్

రాములు గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ క్రాంతికుమార్, ప్రభుత్వ వైద్యశాలలో లహరి, విజ్ఞాన్ పాఠశాలలో సయ్యద్ మియా, నవోదయలో చంద్రశేఖర్‌రెడ్డిలు జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గాలి రవికు మార్, ఎంపీడీవో పూలమ్మ, ఎంఈఓ నోముల యాదగిరి, సునీత, అండాలు తదితరులుపాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎడ్ల వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కర్నయ్య, తరి రాము, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట పిడిగం గురవమ్మ, శాగం అంజిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బానియా కన్‌స్ట్రక్షన్స్ ఎం.డి. దేపావత్ పాండునాయక్ 5వేల రూపాయల విలువల చేసే బహుమతులను అందజేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తిరుమలగిరికి చెందిన షేక్ చాంద్‌పాషా, బత్తుల నాగార్జున, ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చవ్వా బ్రహ్మానందరెడ్డి, అనుముల ఏడుకొండలు, శాగం రాఘవరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ పాండునాయక్, ఎల్లయ్య, నాగార్జునరెడ్డి, సాంబశివారెడ్డి, వెంకటరెడ్డి, నాగయ్యచవ్వా నాసర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డి, అంజయ్య, కృష్ణ, వెంకట్‌నర్సు, మహేశ్వరం రాంబాబు, అంజయ్య, గోపి, పాల్గొన్నారు.



త్రిపురారంలో..



హాలియాలో..



తిరుమలగిరిలో...

హాలియా: అనుముల మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వెన్నల జెండాను తమ కార్యాలయాల ఎదుట అధికారులు ఎగురవేసి జెండాకు వందనం చేశారు. తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీపీ అల్లి నాగమణిపెద్దిరాజు, సీఐ పార్థసారథి, ఎస్ఐ సతీష్, మార్కెట్ కార్యదర్శి సబిత, సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పీఆర్‌డీఈ శ్రీనివాస్, ఏడీఏ విజయశ్రీ, ఏవో సంతోషి, వెలుగు ఏపీవో యాదమ్మ, సీడీపీవో పద్మావతి, ఎక్సైజ్ సీఐ యమునాదర్‌రావు, వైద్యాధికారి శ్రీనివాస్, వెటర్నరీ డాక్టర్ భరత్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శాగం రాఘవరెడ్డి, ట్రాన్స్‌కో ఏడీ శ్రీకాంత్, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కుకట్ల రాము, టీఆర్ఎస్ కార్యాలయంలో ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. ఆట, పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, మిట్టపల్లి వాసులు, చెరుపల్లి ముత్యాలు, మాకమళ్ల జంగయ్య, ఎంపీడీవో జానయ్య, కోనాల శివయ్య, ఇరిగి పెద్దులు, కామిరెడ్డి ఎల్లారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, వెంపటి శ్రీనివాస్, వెంపటి శంకరయ్య, ఎన్నమల్ల సత్యం, చీదళ్ల లింగ

సీఈవో శ్రీనివాస్‌రెడ్డిలు అందుకున్నారు.

నిడమనూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేసి జాతికి వందనం చేశారు. మున్సిఫ్ కోర్టు ఎదుట న్యాయమూర్తి రాధాకృష్ణమూర్తి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి నర్సింహ, తహసీల్దార్ కార్యాలయంలో మందడి నాగార్జున్‌రెడ్డి, ఎంఆర్సీలో ఎంఈవో బాలు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ యాదయ్య, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రుద్రాక్షి ముత్తయ్య, మార్కెట్‌లో వైస్ చైర్మన్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెలుగులో ఏపీఎం పల్లపు నర్సింహ, పాఠశాలలో హెడ్మాస్టర్ టీ. సైదులు, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ రంజిత, సబ్ రిజిస్ట్రార్ కేసీ ప్రశాంత్‌కుమార్ తదితరులు కార్యాలయాల ఎదుట జెండాలు ఎగురవేసిన వారిలో ఉన్నారు.

గుర్రంపోడు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తేరా జోజిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులు, వ్యవసాయశాఖ కార్యాలయంలో సందీప్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుప్ప

తిరుమలగిరి మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహ వార్డెన్ కాంపాని లక్ష్మారెడ్డికి జిల్లా కేంద్రంలో ఉత్తమ సేవా పురస్కారాన్ని శాసన మండలి వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ చేతుల మీదుగా అందుకున్నారు.

పెద్దవూర: స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లిక, ఎంఈవో కార్యాలయంలోఇంచార్జి ఎంఈవో తరి రాము, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్ విద్యాసాగర్, పీఏసీఎస్‌లో చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవికుమార్, పశువైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్ చంద్రబాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె.శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో నాయకులు జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, రమావత్ శంకర్‌నాయక్, హైమద్ అలీ, టీఆర్ ఎస్ నాయకులు గడ్డంపల్లి రవిదర్ రెడ్డి, కర్నాటి విజయ భాస్కర్ రెడ్డి, కర్ర బ్రహ్మారెడ్డి, నడ్డి లింగయ్య, కోఆప్షన్ నెంబర్ హాజీ, పులిమాల కృష్ణారావు, నడ్డి లక్ష్మణ్, ఎంపీడీవో రఫీఖున్నీసా, తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరులో



పెద్దవూరలో..



త్రిపురారంలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

కళలను ఆదరించాలి : కలెక్టర్ ఉప్పల్




విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన, బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ కల్చరల్: ప్రాచీన కళలను ఆదరించాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి టౌన్ హాల్‌లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలను జ్యోతి ప్రజ్వలనం చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంస్కృతి, సంప్రదాయాలకు చెందిన కళలను ఆదరించి భావితరాలకు అందించాల్సిన అవసరముందన్నారు. దేశం కళలకు పుట్టినిల్లు వంటిదని, అంతరించిపోతున్న వాటికి జీవం పోసి పూర్వ వైభవం తీచ్చేలా కృషి చేయాల్సిన అవసరముందన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన 12 బృందాలు దేశభక్తి, గేయ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో ప్రతిభ కనబర్చిన కళాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుసేన్, జేసీ సి.నారాయణరెడ్డి, డీపీఆర్వో నాగార్జున, జేడీఏ నరసింహారావు, డీఈవో చంద్రమోహన్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.































